విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో

పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9666033186

9866092624



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:253 | volume: 1, Issue:253 | ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00

PRINTED: HYDERABAD PUBLISHED, KARIMNAGAR CMD&EDITOR:BHUPATHI SANTHOSH


## పార్లమెంట్ ఆవరణలో అరుదైన దృశ్యం



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణ శనివారం ఒక అరుదైన మరియు ఆసక్తికరమైన సన్నివేశానికి వేదికైంది. రాజకీయంగా నిత్యం విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒకరినొకరు ఎదురుపడటమే కాకుండా, కాసేపు ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. కారు నుంచి దిగి వెళు న్న ప్రధాని మోదీ, మార్గమధ్యలో ఉన్న రాహుల్ గాంధీని చూడగానే అక్కడే ఆగి ఆయన వద్దకు వెళ్లారు. ఇద్దరు నేతలు చాలా దగ్గరగా నిలబడి సుమారు ఒక నిమిషం పాటు సంభాషించుకోవడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ అరుదైన భేటీకి సంబంధించిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్ వేదికలపై విపరీతంగా వైరల్ అవుతోంది. మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ ఆవరణలోని 'ప్రేరణ స్థల్' వద్ద నివాళులర్పించేందుకు ప్రధాని మోదీ వెళ్లారు. అదే సమయంలో అక్కడే ఉన్న రాహుల్ గాంధీని పలకరించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సభలో ఒకరిపై ఒకరు పదునైన విమర్శలు సంధించుకునే ఈ ఇద్దరు నేతలు, బయట ఇలా ప్రశాంతంగా మాట్లాడుకోవడం ప్రజాస్వామ్యంలోని ఆరోగ్యకరమైన సంప్రదాయానికి నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఇతర నేతలు కూడా ఈ ఆసక్తికర కలయికను ఎంతో ఆసక్తిగా గమనించారు. దేశంలోని ఇద్దరు ప్రధాన రాజకీయ ధ్రువాలు ఇలా ఏకాంతంగా మాట్లాడుకోవడం అరుదైన విషయంగా చెప్పవచ్చు. ఈ భేటీ సమయంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మరియు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ కూడా ప్రధాని వెంట ఉన్నారు. వీరందరి సమక్షంలోనే మోదీ, రాహుల్ కాసేపు సంభాషించారు. ఒకరినొకరు చిరునవ్వుతో పలకరించుకోవడం, పరస్పర యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. పార్లమెంట్ లోపల సభా మర్యాదలు, గొడవలు ఎలా ఉన్నా, బయట నేతల మధ్య ఉండే వ్యక్తిగత గౌరవం ఈ ఘటన ద్వారా మరోసారి వెల్లడైంది. అయితే వీరిద్దరూ వ్యక్తిగతంగా ఏం మాట్లాడుకున్నారనే దానిపై మాత్రం ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఈ వీడియో సోషల్ మీడియాలో విడుదలైన కొద్దిసేపటికే లక్షలాది వ్యూస్ సాధించింది. రాజకీయ సిద్ధాంతాలు వేరైనా, దేశం కోసం పనిచేసే నేతల మధ్య ఇలాంటి స్నేహపూర్వక వాతావరణం ఉండాలని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అటు బీజేపీ శ్రేణులు, ఇటు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా తమ నేతల మధ్య జరిగిన ఈ భేటీని సానుకూల దృక్పథంతో చూస్తున్నారు. రాజకీయాల్లో వైరం కేవలం సిద్ధాంత పరంగానే ఉండాలని, వ్యక్తిగతంగా కాదని ఈ ఇద్దరు అగ్రనేతలు నిరూపించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంట్ చరిత్రలో ఈ రోజు ఒక ప్రత్యేకమైన మరియు గుర్తుండిపోయే రోజుగా నిలిచిపోనుంది.

## ఫోరెన్సిక్ వైద్యానికి ప్రభుత్వం పూర్తి మద్దతు




**హైదరాబాద్:** గాంధీ ఆసుపత్రిలో నిర్వహించిన ఫోరెన్సిక్ మెడిసిన్ వార్షిక సదస్సులో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రాధాన్యతపై మంత్రి ప్రసంగించారు. ఆరోగ్య రంగంతో పాటు న్యాయ వ్యవస్థకు కూడా ఫోరెన్సిక్ విభాగం కీలక ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. ఫోరెన్సిక్ వైద్యులు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వారి సేవలు కేవలం సాంకేతికతకే పరిమితం కాకుండా మానవత్వం, సహనం అవసరమయ్యే బాధ్యతాయుతమైనవి అని అన్నారు. బాధాకర పరిస్థితుల్లో కూడా నిబద్ధతతో పనిచేస్తున్న వారి సేవలను మంత్రి అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మార్చురీలలో అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. కొత్తగా నిర్మిస్తున్న ఉస్మానియా, టిమ్స్ ఆసుపత్రులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన మార్చురీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మృతుల కుటుంబాలతో ఫోరెన్సిక్ వైద్యులు ప్రేమ, గౌరవంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. బాధలో ఉన్న కుటుంబాలకు మనస్ఫూర్తిగా సహకరించడం ఎంతో ముఖ్యమని, ఇది వైద్య సేవలలో కీలక భాగమని తెలిపారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 37 పీజీ సీట్లను భవిష్యత్తులో పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్



**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో హైడ్రా శనివారం భారీ ఆపరేషన్ చేపట్టింది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1,263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో ఇప్పటికే అనేక నివాసాలు ఏర్పడ్డాయి. అయితే, సామాన్య ప్రజలు మరియు పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా, కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలనే లక్ష్యంగా చేసుకుని హైడ్రా ఈ కూల్చివేతలు చేపట్టింది. సుమారు 860 ఎకరాల మిగిలిన ప్రభుత్వ భూమిని కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అజీమ్ నిర్మించిన ఆరు అంతస్తుల భవనంలో ఎవరూ నివాసం ఉండనప్పటికీ, కూల్చివేతలను అడ్డుకోవడానికి కొంతమందిని అప్పటికప్పుడు అద్దెకు దించి, అక్కడ జనం ఉంటున్నట్లుగా చిత్రించే ప్రయత్నం చేశారని అధికారులు తెలిపారు. అయితే వాస్తవ పరిస్థితిని గమనించిన హైడ్రా, ఆ భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి ఆక్రమణలను తొలగించింది. ప్రభుత్వ భూమిని కాపాడుకోవడంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఖాళీగా ఉన్న అక్రమ కట్టడాలను ప్రాధాన్యత క్రమంలో తొలగిస్తున్నామని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం హైడ్రా స్వాధీనం చేసుకున్న 860 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ సుమారు 15 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని ప్రాథమిక అంచనా. మున్ముందు కూడా అమీన్‌పూర్, పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నిరంతర నిఘా ఉంటుందని అధికారులు హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపు అనంతరం స్వాధీనం చేసుకున్న భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. హైడ్రా చేపట్టిన ఈ సాహసోపేతమైన చర్యపై సామాన్య ప్రజల నుండి మద్దతు లభిస్తోంది. కేవలం పెద్దల కట్టడాలనే లక్ష్యంగా చేసుకుని, పేదలకు భరోసా కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియ జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## రైతుల సమస్యలపై హరీష్ రావు ఆగ్రహం




**సిద్దిపేట:** సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్‌లో జరుగుతున్న పరిస్థితులపై అధికారులను ప్రశ్నిస్తూ రైతుల పక్షాన నిలిచారు. పొద్దుతిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజులుగా కొనుగోలు చేయడం లేదని రైతులు తమ గోడును ఎమ్మెల్యేకు వివరించారు. పంటను అమ్మలేక ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే కొనుగోలు ప్రారంభించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను హరీష్ రావు శ్రద్ధగా విన్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మార్కెట్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోలులో నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డులను అధికారులు తరచూ సందర్శించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్ రావు అన్నారు. రైతులకు సమయానికి రైతు బంధు అందించాలని కోరారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## వలస కార్మికులకు 5 కిలోల ఎఫ్‌టిఎల్ గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**అంబలపుఝ:** వలస కార్మికులకు వంట ఇంధనం అందుబాటులో ఉండేలా 5 కిలోల ఎఫ్‌టిఎల్ గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. అంబలపుఝ కాలనీలో నివసిస్తున్న వలస కుటుంబాలకు ఈ సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వలస కార్మికులు సులభంగా వంట గ్యాస్ పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సిలిండర్లను లత ఇండేన్ ద్వారా పంపిణీ చేశారు. అవసరమైన కుటుంబాలకు సకాలంలో గ్యాస్ సరఫరా చేయడం ద్వారా వారి జీవన సౌలభ్యాన్ని పెంచారు. వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇంధన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వంట ఇంధనం అందుబాటులో ఉండడం వారి దైనందిన జీవనానికి ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు ఆయిల్ సంస్థలు కలిసి ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయని తెలిపారు. వలస కార్మికుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వలస కుటుంబాలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

## మెడికల్ ఆఫీసర్ల పరేడ్ ఘనంగా నిర్వహణ



**న్యూఢిల్లీ:** మెడికల్ ఆఫీసర్స్ బేసిక్ కోర్స్ సీరియల్ నం. 256 ముగింపు సందర్భంగా నిర్వహించిన సెరిమోనియల్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ పరేడ్‌లో 123 మంది యువ వైద్య, దంత వైద్య అధికారులు, అందులో 38 మంది మహిళా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లెఫ్టినెంట్ జనరల్ శివిందర్ సింగ్ సమీక్షించారు. ఈ సందర్భంగా యువ అధికారులకు కరుణ, వినయం, అంకితభావంతో దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. పరేడ్‌లో పాల్గొన్న అధికారులు క్రమశిక్షణతో అడుగులు కలిపి అద్భుత ప్రదర్శన చేశారు. సైనిక శిక్షణతో పాటు వైద్య సేవలలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కోర్సులో క్యాప్టెన్ సాహిల్ తాన్వర్ బెస్ట్ ఆల్‌రౌండ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ శిక్షణలో సైనిక నైతిక విలువలు, కాంబాట్ మెడిసిన్, కాంబాట్ క్యాజువాల్టీ కేర్, అడ్వాన్స్ ట్రామా లైఫ్ సపోర్ట్ వంటి అంశాలలో శిక్షణ అందించారు. శిక్షణ పూర్తి చేసిన ఈ అధికారులు దేశానికి విశిష్ట సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని అధికారులు తెలిపారు. దేశ రక్షణలో భాగంగా వైద్య సేవలు అందించడంలో వీరు కీలక పాత్ర పోషించనున్నారు.

## తన భర్తను వెతికి పెట్టాలని పోలీసులకు వినతి



**జహీరాబాద్, ఏప్రిల్ 11 (మన వార్త):** తన భర్తను వెతికి పెట్టాలని జహీరాబాద్ పట్టణం ఫయాజ్ నగర్ కాలనీ నివాసితురాలు జుబేదా బేగం (35) జహీరాబాద్ పట్టణ పోలీసులకు విజ్ఞప్తి చేసింది. పోలీసులు పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జుబేదా బేగం భర్త అష్ఫాక్ (36) వృతి సెంట్రింగ్ పని, జహీరాబాద్ పట్టణం ఫయాజ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 1 వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో తన భర్త అష్ఫాక్ పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. తన భార్త గురించి బంధువుల వద్ద, స్నేహితుల వద్ద తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదని పేర్కొన్నారు. ఇట్టి విషయమై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జహీరాబాద్ పట్టణం కె వినయ్ కుమార్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.

## తండ్రి అదృశ్యం పై కొడుకు పిర్యాదు...



**జహీరాబాద్, ఏప్రిల్ 11 (మన వార్త):** తన తండ్రి అదృశ్యం పై కొడుకు జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ మండలము లోని హుగ్గెల్లి గ్రామ నివాసితుడు బొడ్డు దశరథ్ (60) తండ్రి లక్ష్మయ్య ఈ నెల 5 ఉదయం10 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని బొడ్డు దశరథ్ కొడుకు బొడ్డు శివరాజ్ జహీరాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. తన తండ్రి ఆచూకీ కొరకు బంధువుల వద్ద, స్నేహితుల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఎక్కడ కూడా ఆచూకీ తెలియలేదని పేర్కొన్నారు. ఇంటి నుండి వెళ్ళేటపుడు నీలం రంగు లుంగీ, తెలుపు రంగు షర్ట్ వేసుకొని వెళ్ళాడని, ఆచూకీ తెలిసిన వారు రూరల్ పోలీసు స్టేషన్ 8712661847, ఎస్ఐ 8712656764, సిఐ 871265673 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం,వాటర్ బాటిల్స్ కార్యక్రమం...



**వేములవాడ ఏప్రిల్ 11 (మన వార్త )** వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోజు న అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అన్న ప్రసాదం వాటర్ బాటిల్స్ శనివారం యాచకులకి పంపిణీ చేయడం జరిగింది. అలాగే ట్రస్ట్ కు సహకరించిన ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాతలు లింగం పేట్ వ్యాస్తవులైన మేకల శ్రీనివాస్ శరణ్య పెళ్లి రోజు సందర్భంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ట్రస్టు కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, బోడిగే దేవరాజు, గొశీటీ నవీన్ , తదితరులు పాల్గొన్నారు...

## నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్



**గజ్వేల్ ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో శనివారం గిరిపల్లి గ్రామానికి చెందిన అక్షయ వివాహానికి పుస్తె మట్టెలు చీర సారే అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయం కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్ మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అంటూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నవవధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేసిన గోలి మమతా సంతోష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మద్దికుంట బాలచంద్రం, దేశ బోయిన బాలచంద్రం, నవ వధువు అక్షయ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మీ నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

**–మిషన్ భగీరథ అధికారులపై సీరియస్ అయినా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత...**



**మధిర, ఏప్రిల్ 11(మన వార్త):** మిషన్ భగీరథ మరమతల పనుల్లో నిర్లక్ష్యం,తాగునీటి సరఫరాలో అంతరాయం,పైపులైన్ లీకేజీలను పట్టించుకోకపోవడంపై మిషన్ భగీరథ అధికారులపై మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత సీరియస్ అయ్యారు.మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డు తెలంగాణ తల్లి సర్కిల్ ఏరియాలో మిషన్ భగీరథ పైపు లీకేజీ అవ్వడంతో భగీరథ అధికారులు తవ్వకాలు చేవట్టి అలా వదిలేశారు దీంతో పాదాచారులకు,వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత దృష్టికి రావడంతో శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన చైర్మన్ మిషన్ భగీరథ అధికారులు పిలిపించి సీరియస్ అయ్యారు.మీ నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు సురేష్,కృష్ణారెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**గజ్వేల్ ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ( టి ఎం డి) కైలాస లక్ష్మణ్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని నేటి నుండి 6 రోజుల వరకు నిర్వహించే విశేష పూజా కార్యక్రమాల్లో ప్రతిరోజు భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఆలయంలో నూతనంగా పుష్కరిణి, నవగ్రహ ప్రతిష్ట, మొదలగు విశేష ప్రత్యేక కార్యక్రమాలు, జరుగుతున్నాయని స్వామివారి కల్యాణంలో రథోత్సవంలో పాల్గొనాలని, బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు అలాగే బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో యజ్ఞచార్య ఉదయ్ కుమార్ ఆచార్యులు, ఆలయ ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు, కోశాధికారి అత్తెల్లి కిషన్, ఉపాధ్యక్షులు ఎడెల్లి శ్రీనివాస్, మాందాల తిరుపతిరెడ్డి, సహాయ కార్యదర్శులు గందే యాదగిరి, దేవులపల్లి రాజారామ్, ఆలయ కమిటీ సభ్యులు,వికాస తరంగిణి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## పోషణ్ పక్వాడ లో శిషు పోషణపై అవగాహన...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని మూడవ అంగన్వాడి కేంద్రంలో శిశు పోషణపై గర్భిణి మరియు పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించారు, పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ నాగరాణి తెలిపారు అమ్మమ్మ నాన్నమ్మల ద్వారా పోషణ కథలు చెప్పించారు,. పోషక ఆహారం ప్రాముఖ్యతను సూచిస్తూ స్థానికంగా దొరికే ఆహారాల గురించి వివరించారు. పోషణ పదార్థాల పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగరాణి, ఆయా రేణుక, గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు విద్యార్థుల అమ్మమ్మ నాన్నమ్మలు పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలి...

**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య...**
**–విద్యా విస్తరణకు పూలే సేవలు చిరస్మరణీయం...**
**–భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**





**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రోజు మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా జగదేవ్ పూర్ చౌరస్తా , భువనగిరిలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి , వైస్ చైర్మన్ మంజుల , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేణుక బాబు రావు , గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , ప్రజా ప్రతి నిధులు , బిసి సంఘం సభ్యులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ప్రపంచ మేధావి , విద్యా సంస్థలు నెలకొల్పి విద్యా ద్వారా అన్ని సాధించవచ్చనే ఉద్దేశంతో తనతో పాటు తన సతీమణి కూడా విద్యాభ్యాసం చేసి భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా పని చేసారు. బాల బాలికలకు విద్యాభ్యాసం నేర్పించిన ఘనత ఆమెదే అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం , విద్యా విస్తరణ , మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహిళలకు ప్రభుత్వంకు పెద్ద పీట వేసిందని , మహిళలకు మహాలక్ష్మి పథకం తీసుకొని రావడం జరిగిందన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఒకరని , కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి..సమాజంలో సమానత్వం , విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను అనుసరించి ప్రతి ఒక్కరూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లడుతూ సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయ మని తెలిపారు. ఆయన ఆశయంతో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. అంతకంటే ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం మహనీయులను స్మరిస్తూ పాడిన పాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితి , బి.సి కుల సంఘాల సభ్యులు , వివిధ కుల సంఘాల సభ్యులు , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాకెప్పుడు పదవులు...?




మాకెప్పుడు పదవులు ఇస్తారు..!

**–నామినేటెడ్ పోస్టుల కోసం నాయకుల ఎదురుచూపు..?**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్ళు కావస్తుంది , మంచి ముహూర్తాలు , పండుగలు , గడువులు , అన్ని దాటిపోయాయి కానీ నామినేటెడ్ పోస్టుల భర్తీపై మాత్రం ప్రభుత్వం ముందడుగు వేయటం లేదు , త్వరలో పదవులు అంటూ.. పీసీసీ చీఫ్ స్టేట్మెంట్ రిపీట్స్ చేసిన ఆలస్యం ఎందుకు అవుతుంది , అదిగో ఇదిగో అంటున్నారు. అంతలోనే వాయిదా వేస్తున్నారు. ఎందుకు పోస్ట్‌పోన్ చేస్తున్నారోడఅసలు పదవులు వస్తాయో..లేదో కూడా అర్థంకాని పరిస్థితి తెలంగాణలో..ఇంతకీ పదవుల పంపకాలు ఎక్కడ ఆగుతున్నాయి..ఎందుకు ఆపుతున్నారు..? నామినేటెడ్ పదవులు ఆశించిన చాలా మంది నేతలు ఇప్పుడు నిర్వేదంలో ఉన్నారు. అదిగో ఇదిగో అని చెప్పడమే తప్పితే పదవులు వచ్చేది లేదు పోయేది లేదు అంటూ చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం వారం పది రోజుల్లో అంటూ రెండేళ్లు వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఇప్పటికీ పార్టీ నేతలు చెబుతున్న గడువు వారం..పది రోజులు. జాబితా అంతా సిద్ధం చేసినా ఎందుకు ఆగుతోందోడఎక్కడ ఆగుతోందో అంతుచిక్కని ప్రశ్నగా మారుతోంది. పార్టీ సమావేశాల్లోనే బహి రంగంగా సీఎం రేవంత్ రెడ్డి.. నామినేటెడ్ పదవులు భర్తీ చేద్దాండపార్టీ నుంచి జాబితా పంపించండి అంటూ స్టేట్మెంట్ చేశారు. ఆ తర్వాత పార్టీ నాయకత్వం ఇన్చార్జిలను నియమించి జిల్లాల వారీ గా జాబితాలను కూడా సిద్ధం చేసింది. కానీ ఇప్పటికీ నామినేటెడ్ పోస్టుల భర్తీ పెండింగ్లోనే కొనసాగుతోంది. ఎందుకు..? ఏమిటి..? అనేది ఎవరికీ బోధపడ్డం లేదు. నామినేటెడ్ పోస్టులు అనేక దశల్లో ఫిల్టర్ అవుతూ కొలిక్కి వస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ , ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్..మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించిన తర్వాత పేర్లు ఫైనల్ అవుతున్నాయని తెలుస్తోంది. రెండు , మూడు పర్యాయాలు వీళ్లంతా సమావేశం కూడా అయ్యారు. అయితే ఈ కమిటీలో సమన్వయం లేకపోవడం వల్లనే వాయిదా పడు తుందన్న చర్చ కూడా నడుస్తోంది. నిజంగానే నాయకుల మధ్య సమన్వయం ఉంటే ఇన్నాళ్లు ఇది వాయిదా పడుతూ వచ్చేది కాదు అనేది ఓపెన్ టాక్. ఇప్పటి వరకు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. ఆ కార్పొరేషన్లలో డైరెక్టర్లను భర్తీ చేసినా చాలామంది నాయకులు సంతోష పడేవారు. వాటిని కూడా భర్తీ చేయడం లేదు..ఒకట్రెండు నెలల్లో ఆ కార్పొరేషన్ చైర్మన్ల పదవి కూడా ముగుస్తుంది. క్షేత్ర స్థాయిలో క్యాడర్ కూడా కొంత అసంతృప్తితో కన పడుతోంది. పనులు అవ్వడం లేదన్న ఆగ్రహంతో వుంది. మరోవైపు నాయకులకేమో పదవులు రాక బీపీ రైజ్ అవుతోంది. ఎదురు చూసి.. ఎదురుచూసిడవిసుగు చెందిన తర్వాత పదవి వచ్చినాడసదరు నాయకుల్లో ఆ జోష్ సగం సచ్చిపోయి ఉంటుంది. ఇప్పటికైనా నామినేటెడ్ పోస్టుల భర్తీ గందరగోళానికి పార్టీ నాయకత్వం ఎప్పుడు ఫుల్‌స్టాప్ పెడుతుందో చూడాలి మరి..!

## ప్రాచీన నాటక కళలు కనుమరుగు కాకుండా ప్రభుత్వం కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలి

**–రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి....**



**వేములవాడ ఏప్రిల్ 11 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట గ్రామం హనుమాన్ దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి శ్రీ మహాభారత రంగస్థల కళాకారులచే చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రామన్నపేట గ్రామ సర్పంచ్ పోతురాజు భారతి నగేష్ గ్రామ ఉపసర్పంచ్ బాసోజి వేణు వార్డు సభ్యులు తిప్పని లతా శ్రీనివాస్ అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం TUF కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక అధ్యక్షులు బోల్ల కొమురయ్య చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య సాధు సజ్జన భజన మండలి నిర్వాహకులుమర్రి మల్లేశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి హనుమాన్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింగోజు రవీంద్ర చారి లక్ష్మీ కళ సంతోష్ అతికం రాజేశం శంకరయ్య పాలేరు బుర్ర చంద్రకర్ పంజాల రాజు, కొమురవెల్లి ఎర్ర రవి రాజా తదితరులు పాల్గొన్నారు. శ్రీ మహాభారత కళాకారుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు ఎర్ర దేవరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షులు నాయిని సత్యనారాయణ రెడ్డి కో డైరెక్టర్ సావనపెల్లి శ్రీనివాస్ గ్రామ పుర ప్రముఖులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలను చేసి కొబ్బరికాయలు కొట్టి రామాయణం నాటక ప్రదర్శనను ప్రారంభించనైనది.ముఖ్య పాత్రధారులు శ్రీరాముడు బొడ్డు రాములు సీత సిరిసిల్ల శంకర్ లక్ష్మణుడు నేలకొండ అనంతరెడ్డి రావణబ్రహ్మ శ్రావణ పెల్లి శ్రీనివాస్ ఆంజనేయుడు ఎర్ర దేవరాజు సుగ్రీవుడు నాయిని సత్యనారాయణ రెడ్డి అక్షయుడు మునిగంటి లక్ష్మీపతి శూర్పనఖ అక్క పెల్లి శంకర్ మండోదరి ఇల్లందుల తిరుపతి.అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 9-10-11 తేదీలు అనగా గురు శుక్ర శనివారం వరకు జరుగు శ్రీ మహాభారత రంగస్థల కళాకారులచే చిరుతల రామాయణం నాటక కళా ప్రదర్శన కార్యక్రమమునకు మహిళా సంఘాలు అన్ని కుల సంఘాలు మరియు గ్రామ ప్రజల సహకారం మరియు దాతల సహాయంతో కళ ప్రదర్శనని నిర్వహించడం చాలా ఆనందదాయకం మీ గ్రామ ప్రజలందరికీ మా రాష్ట్ర కమిటీ పక్షాన కళాభివందనములు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను ప్రాచీన నాటక కళలు కనుమరుగు కాకుండా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలిఅని కళలకు జీవం పోస్తున్న కళాకారుల కుటుంబాలను ఆదుకోనే విధంగా చూడాలని కోరుచున్నాము. ప్రజా ప్రతినిధులకు కళాకారులకు సత్కారం రామన్నపేట గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్ ఉపసర్పంచ్ బాసోజీ వేణు చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య రామన్నపేట గ్రామపంచాయతీ పాలకవర్గ మండలి వార్డు సభ్యులను మరియు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి నాటక కళామండలి నిర్వాహకులు బొడ్డు రాములు సావన పెల్లి శ్రీనివాస్ ఏ రెడ్డి వెంకట్ రెడ్డి ఎర్ర దేవరాజు నాయని సత్తిరెడ్డి మర్రి మల్లేశం కనపర్తి హనుమాన్లు తో పాటు 25 మంది కళాకారుల ను కళాకారుల వేదిక అధ్యక్షులు బొల్ల కొమురయ్య రాష్ట్ర కమిటీ సభ్యులందరూ కలిసి ప్రజాప్రతినిధులను కళాకారులను ఘనంగా సత్కరించనైనది.

## అల్వాల్ ప్రెస్ క్లబ్‌లో అసంతృప్తి జ్వాలలు 20 మంది సభ్యులకు సమాచారం లేకుండానే శంకుస్థాపన!



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఏప్రిల్ 11 మన వార్త** : అల్వాల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమం ఒకవైపు ఘనంగా జరిగినప్పటికీ, మరోవైపు ప్రెస్ క్లబ్‌లో అంతర్గత అసంతృప్తికి దారితీసింది. కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని చాలా మంది సభ్యులకు అందించకపోవడం ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది. ప్రఖ్యాత నాయకుడు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. సుమారు 1 కోట్ల వ్యయంతో, 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తులతో ఈ భవనం నిర్మించనున్నారు. ప్రాంతీయ మీడియా వర్గాలకు ఇది కీలక ప్రాజెక్ట్‌గా భావిస్తున్న సమయంలో, నిర్వహణలో జరిగిన లోపాలు సభ్యుల్లో అసంతృప్తిని రగిలించాయి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాల్గొన్నప్పటికీ, క్లబ్‌కు చెందిన కనీసం 20 మంది సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాచారం లేకపోవడంతో వారు కార్యక్రమానికి హాజరు కాలేకపోయామని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సభ్యుల మాటల్లో, "ప్రెస్ క్లబ్ అనేది అందరి వేదిక. కొందరిని మాత్రమే సమాచారం ఇచ్చి, మిగతా వారిని పక్కన పెట్టడం సరికాదు. మాకు ముందుగా తెలియజేసి ఉంటే, మేము కూడా కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించేవాళ్లం" అని అన్నారు. ఇంకా, కొందరు సభ్యులు మరింత ఘాటుగా స్పందిస్తూ, "మేము సీనియర్లమని చెప్పుకుంటూ కొందరు ఉద్దేశపూర్వకంగా విభేదాలు సృష్టిస్తున్నారనే భావన కలుగుతోంది" అని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ విధానం సంస్థలో ఐక్యతకు భంగం కలిగిస్తుందని, భవిష్యత్తులో మరింత పెద్ద విభేదాలకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రెస్ క్లబ్ వంటి ప్రజాసంబంధ సంస్థలో పారదర్శకత, సమన్వయం అత్యంత ముఖ్యమని సీనియర్ సభ్యులు సూచిస్తున్నారు. ప్రతి కార్యక్రమంలో సభ్యులందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ముందస్తు సమాచారం అందించడం నాయకత్వ బాధ్యతగా భావించాలని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనతో అల్వాల్ ప్రెస్ క్లబ్‌లో అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. ఇకపై నాయకత్వం తీసుకునే నిర్ణయాలు, వ్యవహరించే తీరు సంస్థ భవిష్యత్తును నిర్ణయించే కీలక అంశాలుగా మారనున్నాయి. సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగితేనే ప్రెస్ క్లబ్ ప్రతిష్ట నిలబడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అఖిల భారత కిసాన్ సభ 90 ఏళ్ల ప్రయాణం..

**ఇల్లందకుంట, ఏప్రిల్ 11 మనవార్త ప్రతినిధి :** తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము శనివారం ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న



రాము మాట్లాడుతూ ఏప్రిల్ 11, 2026. భారతీయ రైతాంగ చరిత్రలో ఇదొక సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని, దేశంలోని రైతులను ఒకే తాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న 'అఖిల భారత కిసాన్ సభ' (AIKS) నేటితో 90 వసంతాలను పూర్తి చేసుకుంటోందన్నారు. 1936లో లక్నో వీధుల్లో చిన్న మొలకగా ప్రారంభమైన ఈ సంస్థ, నేడు కోట్లాది మంది రైతుల గొంతుకగా మారి మహా వృక్షంలా విస్తరించిందని, ఈ సందర్భంగా కిసాన్ సభ పుట్టుకకు దారితీసిన పరిస్థితులు, దాని వీరోచిత పోరాటాలు, సామాజిక మార్పులో అది పోషించిన పాత్రను ఒకసారి గుర్తు చేసుకుందామన్నారు. కిసాన్ సభ కేవలం ఒక సంఘం కాదు.. అది శతాబ్దాల అణచివేతకు వ్యతిరేకంగా వచ్చిన ఒక విస్ఫోటనం... 1757 ప్లాసీ యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ భారతదేశంలో పాగా వేయడంతోనే మన వ్యవసాయ రంగం పతనం ప్రారంభమైంది. బ్రిటిష్ వారు మన వస్త్ర పరిశ్రమను క్రూరంగా దెబ్బతీశారు. భారతీయ ఉత్పత్తులపై భారీ పన్నులు విధించి, ఇంగ్లాండ్ నుండి వచ్చే యంత్ర తయారీ వస్తువులకు ద్వారాలు తెరిచారు. ఫలితంగా కోట్లాది మంది చేతివృత్తుల వారు నిరుద్యోగులై తిరిగి వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చింది. మొఘల్ కాలంలో పంటలో మూడో వంతు మాత్రమే శిస్తు ఉండేది. కానీ బ్రిటిష్ వారు జమీందారీ వ్యవస్థను తెచ్చి దానిని రెట్టింపు చేశారు. 1895లో 61 శాతంగా ఉన్న శిస్తు, 1921 నాటికి 73 శాతానికి చేరింది. 1770లో బెంగాల్‌లో వచ్చిన కరువులో దాదాపు కోటి మంది చనిపోయారు. జనాల్ని ఆదుకోవాల్సిన బ్రిటిష్ ప్రభుత్వం శిస్తు వసూలును ఆపకపోగా, మరింత కఠినంగా వ్యవహరించింది. ఈ దుర్భర పరిస్థితులే రైతాంగంలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆవేశాన్ని పెంచాయి. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడానికి ఒక వేదిక కావాలని వామపక్ష నాయకులు, సోషలిస్టులు నిర్ణయించారు. 1936 జనవరిలో మీరట్‌లో జరిగిన సమావేశం దీనికి బీజం వేసింది. చివరగా ఏప్రిల్ 11, 1936న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది. మొదటి అధ్యక్షుడు స్వామి సహజానంద సరస్వతి (బీహార్ రైతు నాయకుడు), ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఎన్.జి. రంగ (ఆంధ్రప్రదేశ్ నుండి). ఈ సదస్సులో నెహ్రూ వంటి నాయకులు హాజరయ్యారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థను రద్దు చేయడమే తమ అంతిమ లక్ష్యమని కిసాన్ సభ ప్రకటించింది. కిసాన్ సభ చరిత్ర అంతా త్యాగాలమయం. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ఈ సంస్థ నేతృత్వంలో జరిగిన కొన్ని కీలక పోరాటాలు ఇక్కడ ఉన్నాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం (1946-1951) ఇది ప్రపంచ రైతాంగ ఉద్యమాల్లోనే ఒక అద్భుతం. నిజాం నవాబు, అతని సాయుధ బలగాలైన రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతులు వీరోచితంగా పోరాడారు. దాదాపు 3000 గ్రామాల్లో రైతుల రాజ్యం (గ్రామ స్వరాజ్యం) ఏర్పడింది. 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచారు అని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మందికి పైగా అమరులయ్యారు. ఇది భారతదేశంలో భూసంస్కరణలకు ప్రధాన ప్రేరణగా నిలిచింది అన్నారు. ఈ కార్యక్రమంలో కారుపాకల వెంకటేశ్వర్లు. సప్పి శ్రీనివాస్,ఆరేలి ఓదేలు,సప్పి కొమరయ్య,సప్పి రాజయ్య, సప్పి రాములు, ఆరెల్లి కృష్ణ, మొగిలి పాక కుమారస్వామి, రాజమల్లు, సారయ్య, సప్పీ కిరణ్, రాజు, తిరుపతి, సాగర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## యాదాద్రిలో అరైవ్- అలైవ్ ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి....

**-పాల్గొన్న యాదగిరిగుట్ట పట్టణ సిఐ భాస్కర్ ట్రాఫిక్ సిఐ కృష్ణ ఎస్సై యాదయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అను సంధానంగా రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్-అలైవ్ క్యాంపెయిన్- 2026 లో భాగంగా యాదగిరిగుట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి




అధికారులు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ కౌన్సిలర్లు , గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ గ్రామాల పరిధిలో ఈనెల 13 నుండి 18 వరకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. సీసీ కెమెరాలు రోడ్ సేఫ్టీ విధానాల యొక్క ప్రాముఖ్యతను అట్టి ప్రమాణాలను అందరూ తూచా తప్పకుండ పాటించాలని , మండల పరిధిలోని ఎటువంటి లా అండ్ ఆర్డర్ ఇబ్బందులు కలుగకుండా చూడాలని , సైబర్ క్రైమ్ డిజిటల్ అరెస్ట్ గురించి ప్రజలకు తెలియ జేయాలని , గంజాయి డ్రగ్స్ నుంచి యువతను కాపాడాలని , డ్రంక్ అండ్ డ్రైవ్ రాష్ డ్రైవింగ్ లను నివారించాలని , ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పోలీసు వారిని 100 డయల్ చేసి సంప్రదించాలని , ప్రజలకు మేలు చేసే అన్ని విషయాల గురించి చర్చించి వాటిని అమలుపరిచే విధంగా కృషి చేస్తామని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ , వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్ , టౌన్ 3 భాస్కర్ , ట్రాఫిక్ సిఐ కృష్ణ ఎస్సై యాదయ్య అందరు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ సహాయం బాధితులకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) ద్వారా మంజూరైన 1,16,500 చెక్కులను నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డి పంపిణీ చేశారు. మైలారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్దాన్ సదానంద్ నాయకత్వంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కైరి సాయ గౌడ్, రావుట్ల రాజశేఖర్, చ. భూదేవి, అక్కినపల్లి శంకర్ వంటి లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ సహాయం పొందారు. ఈ సహాయం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు రావుట్ల చిన్న గంగాదాస్‌తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కి మరియు ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సిరికొండలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)**సిరికొండ మండల కేంద్రంలోని సిరికొండ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యమా శోభన్, అల్లిపురం కిషన్, కనగందుల మురళి, గ్రామ పెద్దలు బాడాల గంగాధర్, చిన్న రాజన్న, గంగారాం, భద్రయ్య, కారొబర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అమూల్యమని కొనియాడారు.

## రోటరీ క్లబ్ చైర్మన్‌గా బచ్చు పురుషోత్తం గుప్తా ప్రమాణ స్వీకారం సేవా కార్యక్రమాలకు నూతన దిశ



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, స్నేహశీలి, ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామాలయ శాశ్వత చైర్మన్ అయిన బచ్చు పురుషోత్తం గుప్తా 12-04-2026 నాడు నిజామాబాద్ రోటరీ క్లబ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ వెల్లువెత్తుతోంది. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే ఆయన, ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు, దైవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఆయన రోటరీ క్లబ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా మరింత విస్తృతంగా సేవలు అందిస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అల్లుడు బండారి నరేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## కొండూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)**నిజామాబాద్ జిల్లా కొండూరు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రైతులకు సౌకర్యవంతంగా తమ పంటను నేరుగా విక్రయించే అవకాశం కల్పించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో , కొండూరు గ్రామ సర్పంచ్ లత భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ గాయత్రి లక్ష్మణ్, (ఐడీసీఎం) అధికారులు, కొండూరు గ్రామ ఇన్చార్జ్ ఏర ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు సల్ల రాజరెడ్డి, మగ్గిడి రాంరెడ్డి, విడిసి చైర్మన్ చెల్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో వరి విక్రయించుకోవచ్చని తెలిపారు. దీంతో రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. రైతులు, గ్రామస్థులు పాల్గొని కొనుగోలు కేంద్రం ప్రారంభాన్ని స్వాగతించారు.

## యాదాద్రిలో శ్రీ అండాళ్ అమ్మవారికి ఉజ్వల్ సేవ...

**-స్వామివారి నిత్య రాబడి రూ. 11.45 లక్షలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో ఆండాళ్ అమ్మవారికి ఉంజల్ సేవను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజు అమ్మవారికి ఉదయం అభిషేకం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి ఉంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఉంజల్ సేవను ఆలయ పురవీధులలో ఊరేగించి భక్తులకు కను విందు చేశారు. అనంతరం భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి వారి ఆలయ నిత్య రాబడిలో భాగంగా శుక్రవారం రోజున రూ. 11,45,649 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు , కిరణ్ కుమార్ చార్యులు , మురళి కుమార్ చార్యులు , ఇంచార్జ్ చంద్రమౌళి , కొమ్మ గాని కుమార్ , ఎస్పీఎఫ్ సిబ్బంది పాండు మురళి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నష్టపరిహారంపై ఎమ్మెల్యేకు బీజేపీ సవాల్



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు ఎంతమంది రైతులకు ఎన్ని కోట్ల రూపాయల నష్టపరిహారం అందించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీరప్ప తాండ, నడుమి తాండ, ఓనాజీపేట్, వాడి, గడుకోల్, రామడుగు, కొండూరు, పెద్దవాల్గొట్, చిన్నవాల్గొట్, సుద్దులం తదితర గ్రామాల్లో అకాల వర్షాలు, వరదల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ గ్రామాల్లో బాధిత రైతులకు ఎంతమందికి నష్టపరిహారం అందించారో స్పష్టం చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో, ఏప్రిల్ 11, 2026 శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు వాడి గ్రామంలోని పెద్దమ్మ తల్లి గుడి వద్దకు వచ్చి ప్రజల సమక్షంలో వివరాలు చెప్పాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. ఇదిలా ఉండగా, ధర్పల్లి, సిరికొండ ప్రాంతాల బీజేపీ నాయకులను పోలీసులు ఉదయం 4 గంటలకు ఇళ్ల నుంచి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడాన్ని పార్టీ నేతలు ఖండించారు. జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ, అభివృద్ధిపై చర్చకు రాకుండా అక్రమ అరెస్టులకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన ప్రజలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతగా మాట్లాడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



**రామాయంపేట ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు హాజరయ్యారు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు మాట్లాడుతూ పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే విద్య విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధ్యాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారన్నారు, సమాజంలో ఉన్న అసమానతను తొలగించడానికి శ్రమించి అనగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలను చేపట్టిన తెలిపారు.ఏరాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు ఏకతాటిపైకి వచ్చి ఈ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు, మెదక్ జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం, మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్మన్ నవనీత గణేష్, మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, బైరం స్వప్న కుమార్, శ్యామల స్వామి, రంజిత్, సందీప్, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, ప్రకాష్, యాదగిరి, చింతల స్వామి, తదితరులు పాల్గొన్నారు

# ముషీర్ నగర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు ఊరట!



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామంలో ఈరోజు (ఐ డి సి ఎం ఎస్) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి న్యాయమైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నాయకులు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో స్థానిక రైతులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంపల్లి మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ ఆకాశ్ రెడ్డి, (ఐ డి సి ఎం ఎస్) సూపర్వైజర్ అనీష్, ఉపసర్పంచ్ దొనీ, మోహన్, మెట్టు మర్రి తాండ సర్పంచ్ తిరుపతి, గడమీది తాండ సర్పంచ్ రాంసింగ్, వర్జన్ తండా సర్పంచ్ మోజిరాం, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేగావత్ మోహన్, ఆలయ చైర్మన్ గజన్ లాల్ నాయక్, యువజన కార్యదర్శి భూపతి నాయక్, మాజీ సర్పంచ్ దరిసింగ్, వార్డ్ సభ్యులు రమేష్ నాయక్, గురిజాల నరేష్, పీపావత్ రమేష్, ప్రకాశ్, మోతిసింగ్, మోహన్ లాల్, జగ్యా, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు మహాత్మ పూలే...

**-సామాజిక విద్యా, సమానత్వానికి ప్రతీక పూలే ...**

**టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలు ...**



**చౌడాపూర్11 ఏప్రిల్ 2026 (మన వార్త ప్రతినిధి)** : ఆధునిక భారతదేశంలో సామాజిక సమానత్వ విప్లవానికి, విద్యా వ్యాప్తికి నాంది పలికినవాడు మహాత్మ జ్యోతిబాపూలే అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ దేశంలో కుల అంతరాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానంగా బ్రతకాలని.. మహాత్మ పూలే ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని అందరివాడని అన్నారు..సమాజంలో అందరి హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని ధారపోశాడని అన్నారు.. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేఖర్, వెంకటేష్ మాట్లాడుతూ.. ఈ దేశంలో ఇప్పటికీ సంఘ సంస్కర్తలు అంటే కొద్ది మంది మాత్రమే గుర్తుకొస్తారని పూలేకు రావాల్సిన గుర్తింపు రాలేదని అన్నారు..పూలే జీవిత చరిత్రను ఈ సమాజానికి ఆయన చేసిన కృషిని నేటి సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు..ఆ గురుతర బాధ్యతను బుద్ధి జీవులైన మేధావులపైన ఉందని అన్నారు.తన భార్య సావిత్రిబాయిని చదివించి మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది..ఈ దేశంలోనే మొట్టమొదటి పాఠశాల నెలకొల్పిన మహోన్నతుడు మహాత్మ పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి విట్టల్, ఉపాధ్యక్షులు అనిల్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ప్రవీణ్, కాంప్లెక్స్ కన్వీనర్ చంద్రశేఖర్, నాయకులు మొగులయ్య, శంకరయ్య, శ్రీనివాస్, జహిర్, శ్రీశైలం, యాదయ్య, వినయ్, బాలకృష్ణ, శ్రీనివాస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# గోపియా నాయక్ తండాలో విషాదం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)**నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు, గోపియా నాయక్ తండా సర్పంచ్ మాలావత్ రవి నాయక్ తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ ప్రెసిడెంట్ తుంపల్లి మహేందర్, యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆకాశ్ రెడ్డి, యువ నాయకులు కిషోర్ గౌడ్, భూపతి నాయక్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నిరేటి మానస శ్రీధర్, తుంపల్లి ఉప సర్పంచ్ శ్రీకాంత్, వర్జన్ తండా సర్పంచ్ బాణావత్ మోజిరాం, గోప్య తండా సర్పంచ్ మంజుల సంతోష్, గడ్డమీద తండా కేతవత్ రాంసింగ్, మెట్టుమరి తండా సర్పంచ్ కేతవత్ తిరుపతి, మాలావత్ శోభ జీవన్ నాయక్, పాకాల సర్పంచ్ బాలు నాయక్, ముషీర్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ ధోనీ మోహన్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ముషీర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్, తుంపల్లి మాజీ సర్పంచ్ బూస దేవరాజ్, యువ నాయకులు హరీష్ గౌడ్, భానుచందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, గౌస్, ఎల్లయ్య, ఆకుల జగన్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న సానిక్ష ఫౌండేషన్...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం పేట మండలం మల్లు పల్లి గ్రామానికి చెందిన జ్ఞానబోయిన రాజు మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విశాల నెలకొంది మృతుడికి భార్య పూజితతో పాటు ఐదు సంవత్సరాలలోపు ముగ్గురు చిన్నారులు ఉన్నారు, ఆ కుటుంబం జీవనోపాధి సమస్యగా మారడంతో విషయాన్ని సర్పంచ్ నరేష్ సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివకు తెలియజేశారు స్పందించిన ఆయన హైదరాబాద్కు చెందిన సోను సూద్ బృందం కు తెలపడంతో భార్గవ్ ఆర్యన్ శ్రావ్య గుప్త ఇమ్రాన్ సన్నీ ఆ కుటుంబానికి ఉపాధి కల్పించే విధంగా కుట్టు మిషను అందజేశారు. ఉపాధికి సహకరించిన సభ్యులకు మృతుడి భార్య పూజిత కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు , ఆత్మకూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు , రైతు సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మూటా కొండూరు , ఆత్మ కూరు మండలాలలో శనివారం రోజు పర్యటించారు. కాటేపల్లి గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఆత్మకూరు మండలంలోని రాయపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి , ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వేపల్లి గ్రామంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి , మొట్ట మొదటి సారిగా బునాది కాల్వ పారుతుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం నిర్వహించి , మహిళా భవనానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సిద్దాపురం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ , సీసీ రోడ్డు మరియు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. లింగరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని , వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పల్లెర్ల గ్రామంలో మహిళా భవనం , సీసీ రోడ్డు , ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధి , రైతు సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య తెలిపారు.



# జ్యోతిరావు పూలే 199 వ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11: (మన వార్తా ప్రతినిధి)**ఏ జి పి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఏ జి పి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు కొని ఆడారు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎన్నడు లేని విధంగా కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి వన్ సైడ్ లో ఎల్లారెడ్డిపేట మండల మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సభావేదిక పై మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల ప్రతినిధులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. సామాజిక విప్లవ పితామహుడు మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు 1827,లో ఏప్రిల్ 11న జన్మించాడని 1890, వరకు ఆయన కొనసాగరన్నారు ఏం సి చైర్మన్ గౌస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంద. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామనన్నారు, డిప్యూటీ ఎమ్మార్వో గోపాల్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్ అగ్రహారం సర్పంచ్ మామిళ్ల కిషన్ , మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి, కో కన్వీనర్ ఖానాపూర్ లక్ష్మణ్, మీసం రాజ్యం నంది కిషన్, కంచర్ల నర్సింలు , సింగారం దేవరాజు, తిరుపతి, జితేందర్, కంచర్ల పరుశురాములు మానుక కుమార్ యాదవ్, మాలోత్ కిరణ్ నాయక్ అనిల్ ఎడ్ల సందీప్ వివిధ కుల సంఘాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని మంత్రి సవిత అన్నారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే లక్ష్య సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. నేడు రాష్ట్రంలో రాష్ట్ర పండుగగా, అధికారికంగా జ్యోతారావు పూలే జయంతిని నిర్వహిస్తున్నామని తెలిపారు.

# విద్యా సేవకుడు జాకీర్ హుస్సేన్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి-కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్మా నాయకులు




**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** జాకీర్ హుస్సేన్ మృతి పట్ల వివిధ వర్గాల నుండి తీవ్ర సంతాపం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు నిత్యానందం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆకస్మికంగా జాకీర్ హుస్సేన్ మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిత్యానందం మాట్లాడుతూ, "జాకీర్ హుస్సేన్ విద్యను సేవగా భావించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించిన గొప్ప మనిషి. ఆయన మరణం విద్యారంగానికి తీరని లోటు" అని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ట్రస్మా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సిరికొండ అధ్యక్షులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి గురైన ఎస్ బి ఐ ఏ టి ఎం మిషన్ ఆచూకీ లభ్యం

**-అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో కనుగొన్న పోలీసులు...**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయం సమీపంలోని ఎస్ బి ఐ ఏ టి ఎం లోని ఎటిఎం మిషన్ ను ఎత్తుకెళ్లిన దొంగలు ఇదే మండలంలోని అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఏ టి ఎం మిషన్ ను వదిలేసి పోయారు.ఏ టి ఎం మిషన్ ను బద్దలు కొట్టి డబ్బులు దోచుకొని దొంగలు పారిపోయారు. ఏ టి ఎం మిషన్ ను దొంగలు ఎత్తుకెళ్లిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి పోలీస్ బృందాలచే గాలింపు చర్యలు చేపట్టగా అక్కపల్లి గ్రామ శివారులోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో పగుల గొట్ట బడి వున్న ఎస్ బి ఐ ఏ టి ఎం మిషన్ ను కనుగొన్నారు.ఏ టి ఎం మిషన్ లభ్యం పై పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారము అందడంతో జిల్లా ఎస్ పి మహేష్ బి గీతే,డి ఎస్ పి నాగేంద్ర చారి,సి ఐ వెంకటేష్ , చందుర్తి ఎస్సై వెంకటేశ్వర్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డిలు చేరుకొని ఏ టి ఎం మిషన్ ను పరిశీలించారు.దొంగలు ఎత్తుకెళ్లిన ఏ టి ఎం మిషన్ ను పగుల గొట్టి అందులో ఉన్న లక్షల రూపాయలు తీసుకొని పారిపోయారని పోలీసులు గుర్తించారు. బొలెరో వాహనంలో వచ్చిన దొంగలు పకడ్బందీగా ఏ టి ఎం లో చొరబడి ఏకంగా ఏ టి ఎం మిషన్ ను ఎత్తుకు వెళ్ళి మారుమూల గ్రామం అయిన అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర ఆలయం ప్రాంతంలో నిర్మానుష్య ప్రదేశంలో ఏ టి ఎం మిషన్ ను పగుల కొట్టి డబ్బులతో పారిపోయిన దోపిడి దొంగల ఆచూకీ కి పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. కూత వేటులో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు సమీపంలో ఉన్న ఏటీఎం లో దొంగలు చొరబడి ఎదేచ్ఛగా దోసుకుపోయారనే చర్చ జరుగుతుంది, సిరిసిల్ల వైపు అక్క పెల్లి కొనరావు పేట మండలం శివంగలపల్లె రోడ్ల వెంబడి ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్ లను పోలీసులు స్వాధీన పరుచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీసులు పరిశీలిస్తున్నారు



## ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ స్థల ప్రొసీడింగ్ కాపీని ముస్లిం కమిటీ సభ్యులకు అందించిన

### మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11: (మన వార్తా ప్రతినిధి )**ముస్లిం మైనార్టీ ఖబ్రస్తాన్ స్థల ప్రొసీడింగ్ పంపిణీ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ముస్లిం కులస్తుల ఖబ్రస్తాన్ నిండిపోవడంతో ముస్లింలు మృతిచెందగా ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకోగా అధికారులు సర్వే నిర్వహించి శనివారం మార్కెట్ కమిటి చైర్పర్సన్ సాబేరా బేగం ప్రొసీడింగ్ కాపీని ముస్లిం కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సాబేరా బేగం మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 800/పి లో దాదాపు 6 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా అందులో నుండి ఒక ఎకరం భూమి ఖబ్రస్థాన్ కు కేటాయించడం జరిగిందన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ ఈ 1/766/2025, జూన్ 9వ తేదీన ప్రొసీడ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్ ఆ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించి హద్దులు కేటాయించి ముస్లిం కమిటీకి అప్పగించడం జరిగింది. ఖబ్రాస్తాన్ మంజూరు చేయించిన, అప్పటి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ సుజాత, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కు ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు షాదుల్లా, గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయుబ్, ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్, ఫోటో స్టూడియో షాదుల్, ముస్తాక్, లతీఫ్, రఫీక్, ఎస్ఎస్ తాజ్, బ్యాంకు రఫిక్, మోయిస్, షకీల్, మజీద్ లో పాల్గొన్నారు.



## వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన కడువ బాబు యాదవ్ మృతి ఎంతో బాధాకరం



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 : (మన వార్తా ప్రతినిధి)**వీర్నపల్లి మండలం మద్దిమల్ల గ్రామానికి చెందిన కడువ బాబు మరణించడం బాధాకరంగా ఉంది ఆయనకు ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండగా, వారి కుటుంబ పరిస్థితి ఎంతో దయనీయంగా మారింది. ఈ క్లిష్ట సమయంలో మానవతా దృక్పథంతో చేయూత మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి, ముందుకు వచ్చి, కుటుంబానికి 50, కిలోల బియ్యం మరియు ₹1000 నగదు సహాయం అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కుంబాల సుధాకర్ రెడ్డి , దూస శ్రీనివాస్ , బంధారపు లక్ష్మారెడ్డి, పాల్గొని తమ సాను భూతిని వ్యక్తం చేశారు.

## సిరికొండ మండలంలో విషాద కుటుంబాలకు పరామర్శలు ఎమ్మెల్యే ఆదేశాలతో డీసీసీ నాయకుల పరామర్శ



**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు, సిరికొండ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను డీసీసీ ప్రధాన కార్యదర్శి వేల్మా భాస్కర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపియా నాయక్ తండా సర్పంచ్ మాలావత్ రవి నాయక్ తండ్రి అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మస్థైర్యం నింపారు. అలాగే తుంపల్లి గ్రామానికి చెందిన నరిగే గంగారాం మరణంపై వారి కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు. కొండాపూర్ గ్రామానికి చెందిన హోటల్ శేఖర్ గౌడ్ గారి కుమారుడు అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ ప్రెసిడెంట్ తుంపల్లి మహేందర్, యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ ఆకాశ్ రెడ్డి, యువ నాయకులు కిషోర్ గౌడ్, భూపతి నాయక్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నిరేటి మానస శ్రీధర్, తుంపల్లి ఉప సర్పంచ్ శ్రీకాంత్, వర్జన్ తండా సర్పంచ్ బాణావత్ మోజిరాం, గోప్య తండా సర్పంచ్ మంజుల సంతోష్, గడ్డమీద తండా కేతవత్ రాంసింగ్, మెట్టుమరి తండా సర్పంచ్ కేతవత్ తిరుపతి, మాలావత్ శోభ జీవన్ నాయక్, పాకాల సర్పంచ్ బాలు నాయక్, ముషీర్ నగర్ ఉప సర్పంచ్ ధోనీ మోహన్, కొండాపూర్ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, ముషీర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్, తుంపల్లి మాజీ సర్పంచ్ బూస దేవరాజ్, యువ నాయకుడు హరీష్ గౌడ్, భానుచందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలావత్ సంతోష్ నాయక్, గౌస్, ఎల్లయ్య, ఆకుల జగన్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 11 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకర్పేట మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో మెదక్ చేగుంట రోడ్డుపై మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా బీసీ జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు రుగ్మతలు రూపుమాపడానికి చేసిన కృషి మహిళల అక్షరాస్యత సాధికారత కోసం బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి చేసిన పోరాటాలను కొనియాడారు, మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని, సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని ప్రతి ఒక్కరు విద్యకు ప్రాధాన ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ మండలాధ్యక్షుడు పూలపల్లి యాదగిరి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ, శంకరంపేట ఉప సర్పంచ్ భానుప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, పద్మశాలి సంఘం ప్రతినిధి డాక్టర్ సత్యనారాయణ, మున్నూరు కాపు సంఘం ప్రతినిధి పడాల శ్రీనివాస్, రజక సంఘం నేత చంద్రయ్య, కుమ్మరి సంఘం నాయకులు యాదగిరి, విశ్వకర్మ జిల్లా నేత వల్ల శ్రీనివాస్ చారి, కురుమ సంఘం నాయకులు పుల్ల యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్, గౌడ సంఘం నాయకులు శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**రాయపోల్ ఏప్రిల్ 11( మన వార్త):**బలహీన వర్గాల దీనజన బాంధవుడు సమ సమాజ నిర్మాణ కృషివలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉషనగల్ల స్వామి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్య అభివృద్ధికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి అమూల్యమని పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలన కోసం, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం ఎప్పటికీ హర్షించదగ్గ విషయం అని తెలిపారు. అలాగే పూలే ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ విద్యను అభివృద్ధి సాధనగా భావించాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల పురోగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపులో పూలే ఆశయాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు తుడం నర్సింగరావు, యూసుఫ్, మల్లేశం, నవీన్,బాలకృష్ణ, పుట్ట నవీన్, శ్రీకాంత్, శ్రీనివాస్, భరత్, నందు,తుడుం స్వామీ, శ్రీహరి, శ్రీకాంత్, రాజు, ప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామంలో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**-వడ్డేపల్లి సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్...**



**రాయపోల్ ఏప్రిల్ 11 ( మన వార్త):** హోగ్రామ ప్రజల మెరుగైన ఆరోగ్యం కోసం మెడిసిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వడ్డేపల్లి సర్పంచ్ రాజాగారి రేణుక రాజాగౌడ్. శనివారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డేపల్లి గ్రామ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో మెడిసిటీ ఆసుపత్రి సౌకర్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి,ఈ శిబిరంలో ప్రజలకు చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో గ్రామస్థులు హాజరై వైద్య సేవలను పొందారు. మొత్తం 100 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయగా, ఆరోగ్య పరిస్థితి ఆధారంగా 36 మందిని మెరుగైన చికిత్స కోసం హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహాలక్ష్మి, శ్రీరాజ్, అమృత, మాధురి, రచన, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ చదువుకి అండగా నిలిచిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి ఏప్రిల్ 11 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని చెందిన పెంకుల జాహ్నవి డాటర్ ఆఫ్ మదన్ కల్వకుర్తి ఒక ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతిచదువుతుంది. అమ్మాయి చదువు ఫీజు కట్టడం ఇబ్బందిగా ఉందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,బిఆర్ఎస్ నాయకులు ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా అమ్మాయి చదువుకు ఫీజు డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి నాయకులు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం కిరణ్ ప్రసాద్, గంప శ్రీనివాసులు, పూరి రమేష్, ఉప్పల వెంకటేష్ సైన్యం దారమోని గణేష్, ఆకారపు శివకుమార్ , పోల నరేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి




**రాయపోల్ ఏప్రిల్ 11 మన వార్త:**భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి దిశా నిర్దేశం చూపించిన మార్గదర్శి బాబాసాహెబ్ అంబేద్కర్ ఏప్రిల్ 14 న రాయపోల్ మండల కేంద్రంలో జయంతి ఉత్సవాలనుహో విజయవంతం చేద్దామని దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఏప్రిల్ 14 జయంతి రోజున ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు కృషి చేయాలని తెలిపారు. యువత ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల దళిత బహుజనలు, ప్రజాసామికవాదులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం ద్వారా అంబేద్కర్‌కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఉషనగల్ల స్వామి, తుడం నర్సింగరావు, తుడం స్వామి,యూసుఫ్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడి కన్నుమూత



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11:(మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మర్రి వెంకట్ రెడ్డి అనారోగ్యం తో కన్నుముశారు. వెంకట్ రెడ్డి గొల్లపల్లి ఇంచార్జి సర్పంచ్ గా 25-3-1999,వ సంవత్సరం నుండి 13-8-2001, వ సంవత్సరం వరకు పదవి లో కొనసాగారు. ఇటీవల ఊపిరితిత్తుల వ్యాధి బారిన పడిన వెంకట్ రెడ్డి హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నాడు. వెంకట్ రెడ్డి ఇంచార్జి సర్పంచ్ గా గ్రామానికి విశిష్ట సేవలు అందించారని తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ మూర్తి శర్మ, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొండ ఆంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, సెస్ మాజీ డైరెక్టర్ చేపురి రాజేశం గుప్తా, మాజీ ఉపసర్పంచ్ దేవయ్య యాదవ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మతుల అంజిరెడ్డి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్ రెడ్డి, మర్రి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రాల రాజిరెడ్డి, సీనియర్ పాత్రికేయులు మారెపు భూశంకర్, తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడికి సన్మానించిన డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా



**కల్వకుర్తి ఏప్రిల్ 11మన వార్తా ప్రతినిధి** కర్తాల్ కేంద్రంలోఅంబేద్కర్ జయంతి సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తాకు ఆహ్వాన పత్రిక అందజేత ఈనెల 14న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కడ్తాల్ పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాకు కడ్తాల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంబాలపల్లి అంజి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈసందర్భాన్నిపురస్కరించుకొని వెంకటేష్ గుప్తా నూతన అధ్యక్షుడు కంబాలపల్లి అంజని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

## కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో తన్విక కలెక్షన్ షో ప్రారంభం

**-తన్విక షో 2 నీ ప్రారంభించిన డాక్టర్ శ్రావణి...**

**కరీంనగర్, ఏప్రిల్ 11(మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ మలబార్ గోల్డెన్ డైమండ్స్ లో తన్విక రెండవ- ఓ కలెక్షన్ ఆభరణాల ప్రదర్శనను డాక్టర్ శ్రావణి,స్టోర్ డైరెక్టర్ ఫవాజ్, మేనేజ్మెంట్ ట్రైనీ వివేక్,కస్టమర్లచే కలిసి శనివారం ప్రదర్శనని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ మలబార్ అంటేనే నమ్మకం, శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో భాగంగా కస్టమర్ల కోసం ప్రత్యేకంగా అన్ని రకాల వయస్సు గలవారికి అనుగుణంగా గోల్డ్, డైమండ్, ప్రీసియా స్టోన్స్, అన్ కట్ డిజైన్స్ అందుబాటు దరలలో లభిస్తాయని తెలిపారు. అనంతరం మలబార్ స్టోర్ హెడ్ ఫవాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ యొక్క అక్షయ తృతీయ సందర్భంగా సుమారు10 గ్రాముల బంగారు ఆభరణాలకు అడ్వాన్స్ పెట్టుకొని అక్షయ తృతియ రోజు తీసుకుంటే 5 గ్రాముల సిల్వర్ కాయిన్ ఫ్రీ గా వస్తుందని, అలాగే ప్రెసియా, అన్కట్ వెయిట్ -టు వెయిట్ వస్తుందనీ, అలాగే డైమండ్ జ్యువలరీ 30,000 రూపాయల విలువగల ఆభరణాలు కొంటె మూడు గ్రాముల వెండి కాయిన్ ఫ్రీగా వస్తుందని, కస్టమర్లు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. సందర్భంగా కరీంనగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ప్రతి ఆభరణాల కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని, బంగారం,రత్నాభరణాలు, అన్ కట్ ఆభరణాల తరుగు ఛార్జిలపై 30శాతం తగ్గింపు ఉందని,అలాగే వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఉందని తెలిపారు. ఈయొక్క ఆఫర్ ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 20 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ సోహల్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధాంత్,మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వెలిగేటి విక్కీ,మార్కెటింగ్ ఇంచార్జ్ శ్రీనివాస్,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.



## 20వ వార్డులో హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి.ఏప్రిల్11మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డులో ప్రజాపాలన పట్టణ ప్రగతి కార్యక్రమం లో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీలోని 20వ వార్డులో నిర్వహించిన హెల్త్ క్యాంప్ ను కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ , స్థానిక కౌన్సిలర్ చీమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా కల్వకుర్తి చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన లో భాగంగా ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ కాంగ్రెస్ పార్టీ తరపున ఉచిత వైద్య శిబిరం ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఈరోజు సుమారు 150 నుండి 200 మంది వరకు ఇట్టి శిబిరాన్నిఉపయోగించుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలుప్రవేశపెడుతున్నారని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని అన్నారు ఇట్టి వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డ్ కాలనీ వాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులనుఅందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ లు రామరాజు, చిత్తరిఎల్లమ్మశ్రీనివాసులు,మాజీ కౌన్సిలర్ చిన్న,నాయకులు పరశురాములు, పడకంటి వెంకటేష్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 9 వరకు పట్టు వదలని యువకులు

**-ధర్మవరం-చెరుకూరు రోడ్డుకు మంత్రి సీతక్క హామీ...**

**-ఫారెస్ట్‌కు 2 కోట్లు చెల్లిస్తేనే రోడ్డు విస్తరణ కలెక్టర్‌కు రెండు రోజుల డెడ్‌లైన్...**

**వాజేడు ఏప్రిల్ 11మనవార్త** వెంకటాపురం మండలంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మవరం గ్రామ యువకులు మంత్రి సీతక్కను కలిసి చెరుకూరు నుంచి ధర్మవరం వరకు ఆర్ అండ్ బీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని,నూతన రోడ్డు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ధర్మవరం గ్రామానికి చెందిన ముతేబోయిన మహేందర్, గౌరారపు చంద్రశేఖర్,గగ్గురి నాగేంద్రబాబు,గార రాంబాబు ప్రజా దర్బార్‌కు హాజరయ్యారు. ధర్మవరం నుంచి చెరుకూరు వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు గుంతలమయంగా మారిందని,వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉందని రోడ్డు ను విస్తరణ చేసి నిర్మించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సీతక్క రావడం ఆలస్యం కావడంతో దర్బార్‌కు వచ్చిన ప్రజలు కొందరు తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు. అయినా ఆ నలుగురు యువకులు పట్టువదలని విక్రమార్కుడిలా రాత్రి 9 గంటల వరకు వేచి ఉండి మంత్రిని కలిశారు. చెరుకూరు నుంచి ధర్మవరం వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. దీనిపై మంత్రి సీతక్క స్పందిస్తూ, “ఆ రోడ్డు ఫారెస్ట్ భూమిలో ఉంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు 2 కోట్ల రూపాయలు చెల్లించిన తర్వాతనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టే అవకాశం ఉంది అని యువకులకు వివరించారు. వెంటనే మంత్రి ములుగు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి,రోడ్డుకు సంబంధించిన పూర్తి నివేదికను రెండు రోజుల్లో సమర్పించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. “రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం“ అని కలెక్టర్ యువకులకు హామీ ఇచ్చారు. అదే సందర్భంలో ధర్మవరం,అయ్యవారిపేట గ్రామ పంచాయతీ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని యువకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్,రెండు భవనాల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ అంటే ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం చూపే వేదిక. రాత్రి 9 గంటల వరకు వేచి ఉండి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ధర్మవరం యువకుల పట్టుదల అందరికీ ఆదర్శం. ఫారెస్ట్ అనుమతులు, నిధులు మంజూరు చేసి చెరుకూరు-ధర్మవరం రోడ్డును వెంటనే నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## కాలభైరవ శక్తి పీఠం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ప్రభుత్వ విప్...

**-వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో శ్రీ కాశి కాలభైరవ సర్వ శక్తి పీఠం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం రోజు గ్రామ సమీపంలో భక్తి భావం ప్రశాంతమైన వాతావరణం లో శ్రీ కాశీ కాలభైరవ శక్తిపీఠం నిర్మాణం గావించిన సత్యనారాయణ శర్మ దంపతులు కాలభైరవ మూర్తి యంత్ర ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , అలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ఏకంగా కాశి అన్నపూర్ణ విశ్వేశ్వర కాలభైరవ స్వామిని ఇక్కడ ప్రతిష్ఠ చేయడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. అనంతరం గుండాల మండలం కేంద్రంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. కనీస మద్దతు ధర ‘ఎంఎస్పి‘ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయడం ద్వారా రైతులకు న్యాయం జరుగు తుందని తెలిపారు. మధ్య వర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు , తూకం యంత్రాలు , గన్నీ సంచులు , రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా , తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , అధికారులు రైతులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం..

**-ఇంచార్జి ప్రణవ్...**

**జమ్మికుంట/ హుజూరాబాద్,ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):** సమాజంలో విద్య సమాన హక్కు అని,కులాలకు,మతాలకు అతీతంగా విద్య అందరికీ అందివ్వాలని నినదించిన మహనీయులు పూలే దంపతులు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో జ్యోతి రావు పూలే 200వ జయంతి కార్యక్రమాన్ని కమిటీ వారు నిర్వహించగా దానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి వారు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా పని చేశారని,రానున్న తరాలకు మహనీయులను స్మరించుకునేందుకు ఈ వేదికలు చాలా ఉపయోగపడుతాయని అన్నారు. హుజురాబాద్ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కమిటీ వారు కోరగా సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని,స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రిగా ఉండడం,వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో,పూలే విద్యాలయాల్లో తీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,పూలే జయంతి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కులం పేరుతో దూషణ...

**ముగ్గురిపై అట్రాసిటీస్ కేసు నమోదు**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామంలో కులం పేరుతో దూషిస్తూ బెదిరించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం,రామోజీపేట గ్రామానికి చెందిన బాధితుడు భూత్కూరి అంజనేయులు తన ఇంటి వద్ద ఉండగా ఈనెల 2వ తేదీన ఉదయం సుమారు 7 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన పిల్లి భాగ్య,పిల్లి నర్సయ్య, మామిళ్ల ఐలయ్య వీరు ముగ్గురు కలిసి ఇంటి వద్దకు వచ్చి కులం పేరుతో దూషిస్తూ,అసభ్య పదాలతో తిట్టి బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## సీఐటీయూ నేత కామ్రేడ్ నూర్జహాన్‌కు భావోద్వేగ నివాళులు -కార్మిక హక్కుల కోసం పోరాడిన అక్కను మరచిపోలేము




**సిరికొండ, ఏప్రిల్ 11 (మన వార్త)** ఆశా వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండి పోరాటం చేసిన సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ అక్కకు పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. కార్మికుల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం, నాయకత్వం అందరికీ ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. అక్కతో కలిసి అనేక సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలు, ఆందోళనలు, పోరాటాలు, అరెస్టులు ఎదుర్కొన్న సందర్భాలు జీవితాంతం మరచిపోలేని జ్ఞాపకాలుగా మిగిలిపోయాయని కార్యకర్తలు భావోద్వేగంగా గుర్తుచేసుకున్నారు. “అక్క మీలాంటి నాయకురాలు మా మధ్య లేకపోవడం తీరని లోటు. మీ స్ఫూర్తి మాతో ఎప్పటికీ ఉంటుంది. మిమ్మల్ని ఎప్పటికీ మిస్ అవుతాం” అంటూ వారు కన్నీటి పర్యంతమయ్యారు.

## వాజేడులో బీజేపీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు-జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం

**-చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల నాయకులు హాజరు...**

**వాజేడు, అక్టోబర్ 11మనవార్త** ములుగు జిల్లా వాజేడు మండలంలోని హరిత రిసార్ట్‌లో చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అక్టోబర్ 10, 11 తేదీలలో రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. మండల అధ్యక్షుడు పెద్ది జగపతిబాబు అధ్యక్షతన జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. “ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాలి. భారతీయ జనతా పార్టీ 1951లో జనసంఘ్‌గా ప్రారంభమై, 1980లో బీజేపీగా ఆవిర్భవించింది. 2014లో నరేంద్ర మోదీ నేతృత్వంలో 282 సీట్లతో సంపూర్ణ మెజార్టీ సాధించింది“ అని పార్టీ చరిత్రను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామచంద్రారెడ్డి కార్య విస్తరణ ప్రణాళిక గురించి మాట్లాడారు. “మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్ణీత బృందాలుగా ఏర్పడి ప్రణాళికలు రూపొందించాలి. భౌగోళిక, సామాజిక సమీకరణల ఆధారంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి. బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసుకుంటూ ప్రజల మద్దతు పొందాలి“ అని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మండల సీనియర్ నాయకులు కందుల రామ్ కిషోర్ దగ్గరుండి పర్యవేక్షించారు. హాజరైన పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలకు అల్పాహారం, భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల, వెంకటాపురం మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్, రమేష్, ఏడ్జెల్లపల్లి సర్పంచ్ అట్టం మమత, సాగి సీతారామరాజు, బలరాం, యాలం సుబ్బయ్య, సాయి తదితరులతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతుల ద్వారా మండల స్థాయి కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, కార్యాచరణ, సంస్థాగత నిర్మాణంపై అవగాహన కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**-శాలువాలతో సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు...**

**-కృతజ్ఞతలు తెలిపిన కార్యవర్గం...**

**వేములవాడ ఏప్రిల్ 11 (మన వార్త )** వేములవాడ న్యాయవాదుల సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస్స దశరథం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, న్యాయవాదుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని, నూతన కార్యవర్గం న్యాయ పరిరక్షణలో మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భానుకృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, మారుమొకం అనిల్ కుమార్, కటకం జనార్ధన్, జూనియర్ ఈసి సభ్యులు ఉల్లెందులు అనిల్, వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద లింగాపూర్‌లో పూలే జయంతి వేడుకలు..

**-ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు...**

**ఇల్లంతకుంట,ఏప్రిల్ 11(మన వార్త ప్రతినిధి);** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ,అనగారిన వర్గాల కోసం రాజీ లేని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహిళల విద్యాభివృద్ధి కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి,ఆమె ద్వారా నిరుపేద మహిళలకు అక్షరాభ్యాసం కల్పించిన సంస్కర్తగా కొనియాడారు. పూలే దంపతుల త్యాగ ఫలితంగా నేడు మహిళలు,అణగారిన వర్గాలకు విద్య అందుతోందని పేర్కొన్నారు. యువత పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీర్తి మల్లయ్య,BTF రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్,వార్డు సభ్యులు బండారి రాని రవి,నాయకులు లక్ష్మణ్,ఎల్లయ్య,నారాయణ,పరుశురాం,రాజయ్య,తిరుపతి,కోనేటి రమేష్,బాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసినమంత్రి సీతక్క




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 11( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు అంగన్వాడీ సిబ్బంది గ్రామాల్లో చిన్నపిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు



**వేములవాడ, ఏప్రిల్ 11 (మన వార్త )**వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద దేశ తొలి సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు ఆయన చేసిన ఉద్యమాలు సమాజంలో మార్పుకు దారితీశాయని, మహిళల విద్య కోసం ఆయన ప్రారంభించిన పాఠశాలలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని నాయకులు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వ మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్మ ఆనంద్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నీరేటి శ్రీనివాస్, మైలారం రాము, సంటి ఏసుదాసు, మెట్ట దేవానంద్, ఆవునూరు ప్రభాకర్, ఎలుగందుల బిక్షపతి, గసికంటి ప్రభాకర్, ఎరెల్లి నారాయణ, గుండ థామస్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, శేఖర్ సేనాపతి, గుండేటి రాజు, గుడిసె అరుణ్ కుమార్, చంద్రగిరి ప్రశాంత్, దోమకొండ మహేందర్, జింక రవి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి శోభాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఏప్రిల్ 11 (మన వార్త )**నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములవాడ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ శోభాయాత్ర వాల్ పోస్టర్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న సాయంత్రం 5 గంటలకు వేములవాడ డివిజన్ కేంద్రంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. వేములవాడ తిప్పాపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్ర కోరుట్ల బస్టాండ్ మీదుగా టెంపుల్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను యువతలో చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులి రాంబాబు గౌడ్, అరుణ్ తేజ చారి, దొబ్బల ప్రవీణ్, భానోత్ నరేష్ నాయక్, జింక శ్రీధర్, పోకల సాయి, మైలారం రాము స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు తాతను పాల్గొన్నారు

# ఘనంగా 199వ పూలే జయంతి వేడుకలు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో బహుజన మహనీయుల జయంతి వర్ధంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ అంబాల సుమన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం విద్యా ప్రాధాన్యం మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పూలే చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ మండల ప్రధాన కార్యదర్శి బొంకూరి కార్తీక్ మేకల కిషన్ ముఖ్య సలహాదారు ఆరేపెల్లి చంద్రమౌళి మాజీ చైర్మన్ పాక రమేష్ ఎర్ర ప్రకాష్ ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ బొంకూరి రాజు అంబాల నాగేష్ అంబాల మల్లేష్ మారుపాక ప్రశాంత్ మాటూరి సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చాణక్య డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**మహాత్మా జ్యోతిరావు పూలే 199 వేడుకలు జమ్మికుంట లోని చాణక్య డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యము కలిగించారని ఆయన చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్ మాట్లాడుతూ మహాత్మారావు పూలే బడుగుల ఆశాజ్యోతి సామాజిక సంఘసంస్కరణల స్ఫూర్తి ప్రదాత మహిళ విద్య అభివృద్ధికి విశేష కృషిచేసి దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థలను నెలకొల్పి పేద ప్రజనికి విద్యను అందించిన గొప్ప సామాజిక స్పృహ ఉన్న గొప్ప దార్శనికతల వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ బీసీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ బండి ప్రభాకర్, 28వ వార్డ్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్, కళాశాల డైరెక్టర్ శివ, ఉపాధ్యాయ సంఘాల జే ఏ సీ నాయకులు నాగరాజు, పురుషోత్త మూర్తి,బీసీ సంఘాల నాయకులు కిరణ్, శ్రీకాంత్, దర్మల శంకర్, చందు, వరంగంటి సదానందం, బూరుగుపల్లి రామ్, మల్లికార్జున్, కైలాసకోటి సాగర్, శ్రీనివాస్,శ్రీకాంత్, సారయ్య, కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్మైలీ వాకర్ అసోసియేషన్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం




**గజ్వేల్ ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాల నాగులు కుటుంబాన్ని శనివారం స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 26,500 ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త కొత్త శ్యాంసుందర్ మాట్లాడుతూ, చిన్న వయసులో నాగులు మృతి చెందడం బాధాకరమని, మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో నాగుల కుటుంబానికి మా వంతు సహాయం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో స్మైలీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భాజపా నూతన కార్యవర్గం నియామకం..

**ఇల్లందకుంట,ఏప్రిల్11( మన వార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అధికారికంగా ప్రకటించడం జరిగింది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన సంఘటనా సంరచనా పర్వం -2025 ప్రక్రియ లో భాగంగా, జిల్లా అధ్యక్షుడు, జిల్లా సంరచనా ప్రభారీల ఏకాభిప్రాయం తో ఈ కమిటీని రూపొందించారు. ఈ నూతన మండల కమిటీ లో ప్రధాన కార్యదర్శులు గా గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా తడిగొప్పుల రమేష్, తాళ్ల లావణ్య, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, కార్యదర్శులుగా కొక్కుల దేవేందర్, మడ్డి శ్రీనివాస్, ఆసాల సుధాకర్, చేలిక వనజ నియమితులయ్యారు. కోశాధికారిగా మురహరి గోపాల్ సహా 45 మందితో ఈ కార్యవర్గం ఏర్పాటయ్యింది. అనుబంధ విభాగలైన వివిధ మోర్చాల అధ్యక్షులు గా ఏనుగు సురేందర్ రెడ్డి (యువ మోర్చా), తుపాకుల సతీష్ (కిసాన్ మోర్చా), గుడికందుల పావని (మహిళా మోర్చా), ఉప్పు దుర్గయ్య (ఓబీసీ మోర్చా), సోమిడి సురేందర్ (ఎస్సి మోర్చా), ఎండీ రియాజ్ (మైనారిటీ మోర్చా) ఎంపికయ్యారు. ఈ నియామకాలను పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అధికారికంగా వెల్లడించారు. ఇల్లందకుంట మండలం లో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ నూతన బృందం సిద్ధమైంది, ఈ నియామకాలతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి విలవుతుందని పేర్కొన్నారు.

## ములుగుకాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం ముఖ్య అతిథులుగా మహేష్ గౌడ్ బలరాం నాయక్



**ములుగు జిల్లా ఏప్రిల్ 11 మన వార్తా ప్రతినిధి** ములుగు జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు పైడకుల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్,రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు సీతక్క,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పదవులు పొందడం గొప్ప విషయం కాదని, ప్రజల కోసం పని చేస్తేనే గుర్తింపు వస్తుందని తెలిపారు.కష్టపడి పనిచేసిన నాయకులకే ఉన్నత పదవులు వస్తాయని, అందుకు ఉదాహరణగా మహేష్ గౌడ్ ఎదుగుదలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాగ సీతారాములు,పీసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవికుమార్, మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, జిల్లా నాయకులు,ప్రజా పతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలు ప్రతిష్ఠించే వరకు పోరాడుతాం...

**-బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నిరసన...**

**కరీంనగర్, ఏప్రిల్ 11( మన వార్త ప్రతినిధి):**మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం



నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ,కార్పొరేటర్లు ,కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.. కరీంనగర్ లోని జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరు పరుశు రామ్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్లు పడాల అజయ్ , అన్నం లక్ష్మీ ప్రకాష్ , చొప్పరి జయశ్రీ,బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి , పొన్నం మొండయ్య , దేశ శిల్పా వేదాద్రి ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని తెలిపారు. చదువు ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని తన భార్య సావిత్రిబాయి పూలే చదువు నేర్పించి బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ మానవమూర్తుల విగ్రహాలు ప్రతిష్టించాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ భాస్కర్ కి , బీసీ సంక్షేమ శాఖ అధికారులకు కూడా వినతి పత్రం మరియు నిరసన చేసినా కూడా ఎలాంటి స్పందన లేదన్నారు. పూలే ఆశయాల సాధనకై అన్ని బీసీ సంఘాల నేతలు కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున చేరుకుని జ్యోతిబాపూలే మైదానంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వచ్చే జయంతి , వర్ధంతి నాటికి ఆదర్శ దంపతుల విగ్రహాలు ప్రతిష్టించాలని , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులను కోరారు. లేకుంటే వారి విగ్రహాలు ప్రతిష్టించే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశి పెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , నర్సింగ్ రోజు శ్రీనివాస్ , బీసీ మహిళా సంగం అధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి, గుంటి స్వరూప , మంతెన కిరణ్ , దుప్పట్పల్లి మురళి , మియాపురం రవీంద్ర చారి , కాయతోజి బ్రహ్మాచారి , జీఎస్ ఆనంద్ , ఐల ప్రసన్న , జోలాపురంశ్రావణి , పల్ల బోయినతిరుమల , నాగారం పల్లవి , కవిత , జల , గుమ్మడి శ్రీనివాస్ తోపాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహుడి దేవస్థానంలో అవినీతి...?

**-ప్రసాద తయారీ కేంద్రంలో దొంగలుగా మారిన ఆలయ సిబ్బంది..!**

**-యాదగిరిగుట్ట దేవస్థానం పై మన వార్త ప్రతినిధి ప్రత్యేక ఫోకస్...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11** తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రసాదం పేరుతో జరుగుతున్న అక్రమాలు ఇప్పుడు పెద్ద దుమారం రేపుతున్నాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో సమర్పించే జీడిపప్పు , బాదం , నెయ్యి వంటి విలువైన సరుకులు స్వామివారికి నైవేద్యంగా చేరకుండా మధ్యలోనే మాయమవుతున్నాయని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భక్తుడు సమర్పించిన కానుకలతో ప్రసాదం తయారు చేయాల్సింది పోయి , కొంత మంది సిబ్బంది వాటిని వ్యక్తిగతంగా వినియోగిస్తున్నారన్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రసాదాల తయారీ కేంద్రంలో నిల్వల లెక్కలు , రికార్డులకు మధ్య భారీ వ్యత్యాసం ఉండడంతో పెద్ద ఎత్తున స్కామ్ జరుగుతుందన్న అనుమానాలు బల పడుతున్నాయి. అవుట్ సోర్సింగ్ సిబ్బంది చేతి వాటానికి కొంతమంది అధికారుల మౌనం తోడవడం తో స్వామివారి సంపద దొడ్డిదారిలో ఇళ్లకు చేరుతున్నట్లు సమాచారం. ఇలాంటి ఘటనలు కొత్తవేవి కావు. గతంలో ప్రసాదాల తయారీలో వాడే చింతపండు బస్తాలు మాయం కావడం కలకలం రేపగా , ఇప్పుడు లడ్డులకు వాడే బాదం , కాజు , వంటి ఖరీదైన సరుకులు కూడా అదృశ్యం అవుతున్నాయి. తాజాగా ప్రసాదాల తయారీ కేంద్రంలో మెటీరియల్ దొంగిలిస్తూ సిబ్బంది మీడియాకు పట్టు పడడం మరింత సంచలనంగా మారింది. అంతేకాదు , ఆ సరుకులతో పకోడీలు తయారు చేసుకొని అక్కడికక్కడే తినడంతో భక్తులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తుంది. మిగిలిన సరుకులను ప్యాకెట్లలో నింపి బయటకు తీసుకెళ్లే సమయంలో అడ్డంగా పట్టుబడ్డారు. దేవస్థాన గోదాంలో ప్రస్తుతం అక్రమాలకు నిలయంగా మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రసాదాల తయారీ కోసం కొనుగోలు చేసే బియ్యం , నూనె , జీడిపప్పు , బాదం వంటి సరుకులు గోదాములకు చేరినప్పటి నుంచి మాయ మవుతున్నాయన్న అను మానాలు వ్యక్త మవుతున్నాయి. కాగితాల్లో ఉన్న లెక్కలు వాస్తవ నిల్వల మధ్య భారీ తేడాలు కని పిస్తున్నాయి. స్టాక్ రిజిస్టర్ లను సక్రమంగా తనిఖీ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా ప్రదర్శించడం ఈ అక్రమాలకు మరింత దారి తీస్తుంది. ఈ వ్యవహారంలో అవుట్సోర్సింగ్ సిబ్బంది పాత్ర ఉన్నప్పటికీ ఉన్నతాధికారుల అండ లేకుండా ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరగడం అసాధ్యం అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గోదాముల వద్ద సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వాటి ఫుటేజీలని సమీక్షించే వ్యవస్థ లేకపోవడం గతంలో జరిగిన ఘటనలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన అక్రమార్కులలో భయం తగ్గిపోయింది. స్వామివారికి మహా నైవేద్యంగా సమర్పించాల్సిన సరుకులను దొంగలించడం కేవలం అపచారం మాత్రమే కాదు.. తీవ్రమైన నేరమని భక్తులు మండిపడుతున్నారు. వేల కోట్లతో అభివృద్ధి చేసిన ఈ పవిత్ర క్షేత్రంలో ఇలాంటి ఘటనలు ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవస్థాన ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గోదాములలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రసాదం తయారీ విభాగంలో పారదర్శకత కోసం డిజిటల్ స్టాక్ మేనేజ్మెంట్ వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు భక్తులు సూచిస్తున్నారు.

# త్వరలో 'యూత్' ఓటీటీలో...




**హైదరాబాద్,** తమిళంలో ఘనవిజయం సాధించి, తెలుగులోనూ మంచి స్పందన అందుకున్న తాజా ప్రేమకథా వినోద చిత్రం 'యూత్' త్వరలోనే డిజిటల్ వేదికపై ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. థియేటర్లలో విడుదలైన కేవలం పదిహేను రోజులకే ఈ చిత్రం ఓటీటీలోకి రావడం విశేషంగా మారింది.ప్రముఖ డిజిటల్ వేదిక ఈ చిత్ర హక్కులను సొంతం చేసుకోగా, ఏప్రిల్ 16 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందని చిత్రబృందం వెల్లడించింది. కెన్ కరుణాస్ కథానాయకుడిగా నటిస్తూ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనీషా అనిల్ కుమార్, మీనాక్షి దినేష్, ప్రియాన్షీ యాదవ్, సూరజ్ వెంజరమూడు, దేవదర్శిని తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.మార్చి 19న తమిళంలో, మార్చి 27న తెలుగులో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించింది. ముఖ్యంగా యువతను ఆకట్టుకునే అంశాలు, ప్రేమకథలో ఉన్న సహజత్వం ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలిచాయి.కథ విషయానికి వస్తే, ఒక మధ్యతరగతి యువకుడు తన పాఠశాల, కళాశాల రోజులలో ప్రేమ కోసం చేసే ప్రయత్నాలు, ఎదుర్కొన్న నిరాశలు, విఫలమైన సంబంధాలు చుట్టూ కథ సాగుతుంది. జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలు అతనిని ఎలా మార్చాయి, ఎలా పరిణతి చెందేలా చేశాయనే అంశాన్ని దర్శకుడు వినోదాత్మకంగా, భావోద్వేగపూరితంగా చూపించాడు.థియేటర్లలో మంచి స్పందన తెచ్చుకున్న 'యూత్' ఇప్పుడు ఓటీటీలోనూ అదే స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. యువతకు దగ్గరగా ఉండే కథ, సహజమైన పాత్రలు ఈ చిత్రానికి మరింత బలం చేకూర్చనున్నాయి.

# స్వయంభూ పాట అప్‌డేట్



**హైదరాబాద్,** టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న భారీ పీరియడ్ యాక్షన్ చిత్రం 'స్వయంభూ'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించగా, ఇప్పుడు చిత్రబృందం సంగీత ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రంలోని తొలి గీతం 'రా రా ధీవర'ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.యోధుడి ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని ప్రతిబింబించేలా ఈ పాట రూపొందిందని చిత్రబృందం వెల్లడించింది. ప్రేక్షకులను ఉత్తేజపరిచే శక్తివంతమైన గీతంగా ఇది నిలుస్తుందని భావిస్తున్నారు. టీజర్‌తోనే ఆకట్టుకున్న ఈ చిత్రం, ఇప్పుడు పాటలతో మరింత హైప్ సృష్టించనుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ పిక్సెల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. నిఖిల్ సరసన సంయుక్త మీనన్, నభా నటేష్ కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రానికి సంగీతాన్ని రవి బస్రూర్ అందిస్తున్నారు.భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. యాక్షన్, భావోద్వేగాలు, చారిత్రక నేపథ్యాన్ని కలగలిపిన ఈ చిత్రం నిఖిల్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రేక్షకులు కూడా ఈ సినిమాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పీఎస్ఎల్‌లో కొత్త వివాదం

## తారిఖ్ యాక్షన్‌పై మిచెల్ నిరసన



**రావల్పిండి,** పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో మరో వివాదం తెరపైకి వచ్చింది. క్వెట్టా జట్టుకు చెందిన మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్ బౌలింగ్ యాక్షన్‌పై న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ డారిల్ మిచెల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. మ్యాచ్ సందర్భంగా బౌలింగ్ యాక్షన్‌ను నిరసిస్తూ పలుమార్లు బ్యాటింగ్ చేయడానికి నిరాకరించడంతో మైదానంలో కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది.రావల్పిండి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఛేదన జరుగుతున్న సమయంలో మధ్య ఓవర్లలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఉస్మాన్ తారిఖ్ బంతి వేయడానికి ముందుగా తనదైన శైలిలో కాసేపు ఆగి మళ్లీ బౌలింగ్ కొనసాగించడం అతని ప్రత్యేకత. అయితే ఈ విధానం తన టైమింగ్, ఏకాగ్రతపై ప్రభావం చూపుతోందని డారిల్ మిచెల్ అసహనం వ్యక్తం చేశాడు. బౌలర్ బంతి వేయబోతున్న సమయంలో స్టంప్స్ నుంచి పక్కకు తప్పుకుని తాను సిద్ధంగా లేనని అంపైర్‌కు సంకేతాలు ఇచ్చాడు. ఒకే ఓవర్లో పలుమార్లు ఇలా జరగడంతో ఆట తాత్కాలికంగా ఆగిపోయింది.ఈ పరిణామంపై వ్యాఖ్యాత రమీజ్ రాజా కూడా స్పందిస్తూ మిచెల్ ప్రవర్తనపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇదే సమయంలో ఈ నిరసన వెనుక భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సూచనలు ఉన్నాయా అనే చర్చ కూడా మొదలైంది. ఇటీవల అశ్విన్ బౌలర్ విచిత్రంగా ఆగడం వల్ల బ్యాటర్ దృష్టి మరలితే, నిబంధనల ప్రకారం క్రీజు నుంచి తప్పుకోవచ్చని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అదే వ్యూహాన్ని మిచెల్ మైదానంలో అమలు చేసినట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే ఉస్మాన్ తారిఖ్ బౌలింగ్ యాక్షన్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇప్పటికే నిబంధనలకు అనుగుణంగా ఉన్నదిగా గుర్తించింది. దీంతో అంపైర్లు ఎలాంటి చర్యలు తీసుకోకుండా అతనికి బౌలింగ్ కొనసాగించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ ఘటనతో క్రికెట్ నిబంధనలు, క్రీడాస్ఫూర్తి గురించి మరోసారి చర్చ ప్రారంభమైంది.

# నా బ్యాటే ఎందుకు జితేష్‌పై వైభవ్ సరదా సెటైర్లు




**జైపూర్,** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ జట్టుకు చెందిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తోనే కాదు, తన సరదా వ్యాఖ్యలతో కూడా అందరినీ ఆకట్టుకుంటున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో వైభవ్ సూర్యవంశీ, జితేష్ శర్మ మధ్య చోటుచేసుకున్న ఒక సరదా ఘటన ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ప్రాక్టీస్ సమయంలో జితేష్ శర్మ సరదాగా వైభవ్ దగ్గరకు వచ్చి అతని బ్యాట్ కావాలని అడిగాడు. వెంటనే వైభవ్ తన బ్యాట్ ఇచ్చినా, జితేష్ దాన్ని తీసుకుని వెళ్లబోతుండగా వైభవ్ వెంటనే స్పందిస్తూ "ఓ స్నేహితా.. నా బ్యాట్ నాకు ఇచ్చేయ్, దీని గురించి తర్వాత మాట్లాడదాం" అంటూ తిరిగి తీసుకున్నాడు. ఈ సరదా సంభాషణ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తింది.ఇదే సందర్భంలో వైభవ్ సూర్యవంశీ జితేష్ శర్మపై చమత్కారంగా వ్యాఖ్యానిస్తూ "మీ జట్టులో ఇంతమంది గొప్ప బ్యాటర్లు ఉండగా వారిని అడగకుండా నా బ్యాట్ ఎందుకు అడుగుతున్నారు?" అని ప్రశ్నించాడు. దీనికి జితేష్ సమాధానమిస్తూ తాను ఎవరినీ అడగలేదని, ప్రత్యేకంగా ఈ బ్యాట్‌నే కావాలని చెప్పాడు.దీనికి వైభవ్ మరోసారి సరదాగా స్పందిస్తూ "నేను ముందే చెప్పాను కదా.. ఈ సీజన్ పూర్తయ్యాక నా బ్యాట్ మీకు ఇస్తాను. ఇప్పుడు ఎందుకు అంత తొందర?" అంటూ చమత్కరించాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన ఈ హాస్యభరిత సంభాషణ అభిమానులను ఆకట్టుకుంటోంది. యువ ఆటగాడి ప్రతిభతో పాటు అతని హాస్యచతురత కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# పోషణ్ పక్వాడ అవగాహన ర్యాలీ




**ములుగు జిల్లా ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని ఐ లవ్ ములుగు థీమ్ వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ములుగు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్, పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించి పద్మశాలి భవన్లో ఏర్పాటుచేసిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, వైస్ చైర్పర్సన్, డిడబ్ల్యుఓ ప్రేమలత, సిడిపిఓ శిరీష, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిసిటివి కెమెరాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించిన

**–సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి..**

**బెజ్జంకి, ఏప్రిల్ 11(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లాలోని బెజ్జంకి మండలంలోనీ స్థానిక సత్యార్జున హైటెక్ గార్డెన్‌లో సర్పంచులు, ఉప సర్పంచ్లతో కలసి పోలీసులు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సిద్దిపేట డివిజన్ ఏసీపీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సిద్దిపేట సురక్ష నేత్ర" కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో భద్రత కూడా ముఖ్యమని, సర్పంచులు తమ గ్రామాల భద్రత కోసం ముందడుగు వేసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సిసిటివి కెమెరాల వల్ల నేరాల నియంత్రణకు తోడ్పడటంతో పాటు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించి పట్టుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై సౌజన్య, అలాగే మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బెజ్జంకి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




## మైనర్ బాలికను వివాహం చేసుకున్న వ్యక్తి అరెస్ట్



**జగదేవపూర్ ఏప్రిల్ 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా, జగదేవపూర్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమించి, గత నెలలో వివాహం చేసుకున్న వ్యక్తిని జగదేవపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే, శివరాత్రి ప్రవీణ్ (22), తండ్రి: మహేందర్, గజ్వేల్ గ్రామం, సిద్దిపేట జిల్లా, మైనర్ బాలికతో ప్రేమ సంబంధం పెట్టుకుని ఆమెను వివాహం చేసుకున్నాడు. ఈ విషయమై బాలిక తల్లి జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ూజుూ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడు శివరాత్రి ప్రవీణ్‌ను ఈ రోజు అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీ రవిరాజు మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, బాల్య వివాహాలను అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎస్సై శ్రీ కృష్ణారెడ్డి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు పూలే



**గజ్వేల్ ఏప్రిల్ 11, మన వార్త ప్రతినిధి** మహనీయుల జయంతోత్సవాల భాగంగా శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గజ్వేల్ లో గల అంబేద్కర్ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందనరవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మొట్టమొదటిగా బాలికలకు విద్య నేర్పిన గురువుగా తన భార్య అగు సావిత్రి బాయి పులే కి చదువు నేర్పి వెనుకబడిన వర్గాలన్నిటికీ చదివే ముఖ్యమని విద్యా అందించిన గొప్ప సంఘ సంస్కర్త,ప్రపంచ దిక్సూచి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ని గురువుగా భావించారు కావున అందరం మహాత్మ జ్యోతిరావు పూలే బాటలో పయనిద్దాం అని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కాంప్లెక్స్ అధ్యక్షులు ఆటుకూరి రాములు ,ప్రధాన కార్యదర్శి మస్కూరీ కిష్టయ్య , కార్యదర్శి పంబాల సత్యనారాయణ జయంతోత్సవాల చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ మైసా రాములు ,జయంతోత్సవాల సమన్వయ కమిటీ సభ్యులు చిప్పల యాదగిరి మచపురం బాల నర్సయ్య ,మైస స్వామి నిరుడు స్వామి , బైరము శివకుమార్ , ఏలేశ్వరం మహేష్, మన్నె కృపానందం, నర్సింగరావు, గలేంక శ్రీనివాస్, నిరుడు తిరుపతి, మైసా విజయ్,రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కార్మికులతో సమావేశం

**–సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి..**

**గజ్వేల్ ఏప్రిల్ 11, మన వార్త ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మాగాంధీ పేరు ను తొలగించిన విషయాలపై ఉద్యమ కార్యాచరణ లో భాగంగా శనివారం కుక్కునూరుపల్లి మండలం కొనయుపల్లి, మేదినిపూర్, చిన్న కిష్టాపూర్, పి.టి వెంకటపూర్, రాయవరం గ్రామాల్లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ఉపాధి హామీ కార్మికులతో విధానసభ స్థాయి ఏర్పాటు చేసి కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావేదిక విధానాలను అవలంబిస్తుందని విషయాల పైన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో, వి బి జి రాంజీ అనే పేరుతో పేరు మార్పుతోపాటు, కేంద్రం ఇచ్చే నిధులను పూర్తిగా తొలగించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు ఇవ్వాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీల, కార్మికుల హక్కులను, వ్యవసాయానికి అనుబంధంగా ఉండే పనులను తొలగించడంలో, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఒక కుటిల ప్రయత్నం జరుగుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో గిరిజనులు, కార్మికుల ఉపాధి లేక విదేశాలకు వలస వెళుతున్న సందర్భంలో యూపీఏ ప్రభుత్వం దేశంలో ఉన్న అనేకమందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతోటే కామన్ మినిమం ప్రోగ్రాం లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ గ్రామంలోని ఉపాధి కార్మికులతో వ్యవసాయల రైతులతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించడం జరిగింది.



# దాబాల్లో మద్యం నిషేధం...

**–ఉల్లంఘనకు రూ.10,000 జరిమానా...**



**ఇల్లంతకుంట,ఏప్రిల్ 11 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండల కేంద్రంలో మద్యం విక్రయాల నియంత్రణపై గ్రామ పంచాయతీ కఠిన నిర్ణయాలు తీసుకుంది. గత నెల 2వ తేదీన ఉదయం 10:30 గంటలకు సర్పంచ్ మామిడి రాజు అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సభ్యులతో నిర్వహించిన సాధారణ...అత్యవసర సమావేశంలో ఈ మేరకు పలు కీలక తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. మండల కేంద్రంలోని దాబాల్లో మద్యం విక్రయాలపై మొదటి గ్రామసభతో పాటు మహిళా గ్రామసభలో వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకొని,ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. అనంతరం దాబాల్లో మద్యం అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. ఇకపై ఎవరైనా దాబాల్లో మద్యం విక్రయాలు నిర్వహించినట్లయితే రూ.10,000 జరిమానా విధించాలని నిర్ణయించగా,మద్యం విక్రయాలను గుర్తించి సమాచారం అందించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5,000 పారితోషికం అందజేయాలని తీర్మానించారు. అదేవిధంగా దాబాలను ఊరికి కనీసం 500 మీటర్ల దూరంలో నిర్మించుకోవాలని సూచించారు. బెల్ట్ షాపుల నిర్వహణపై సమయ పరిమితులు విధిస్తూ,ఉదయం 9:30 గంటల నుండి రాత్రి 10:45 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాలతో గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని సమావేశంలో సభ్యులు అభిప్రాయపడ్డారు.

## యూట్యూబ్ వినియోగదారులకు షాక్ ప్రీమియం ధరలు పెంపు!




**అమెరికా,** ప్రముఖ వీడియో వేదిక యూట్యూబ్ తన ప్రీమియం సేవల ధరలను మరోసారి పెంచింది. ప్రకటనలు లేకుండా వీడియోలు చూడటం, బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే చేయడం, ఆఫ్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడం వంటి సౌకర్యాలను ఉపయోగించే వినియోగదారులకు ఇది కొంత భారంగా మారనుంది. ఏప్రిల్ 10, 2026 నుంచి అమెరికాలో ఈ కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. తాజా వివరాల ప్రకారం వ్యక్తిగత ప్లాన్ ధర 13.99 డాలర్ల నుంచి 15.99 డాలర్లకు పెరిగింది. కుటుంబ ప్లాన్ 22.99 నుంచి 26.99 డాలర్లకు చేరగా, విద్యార్థుల ప్లాన్ 7.99 నుంచి 8.99 డాలర్లకు పెరిగింది. అలాగే యూట్యూబ్ మ్యూజిక్ సేవ ధర కూడా 10.99 నుంచి 11.99 డాలర్లకు పెరిగింది. ఈ పెంపు కొత్త, పాత సభ్యులందరికీ వర్తిస్తుందని సంస్థ తెలిపింది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం కంటెంట్ తయారీ ఖర్చులు పెరగడమేనని, అలాగే వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని (ఆల్ఫాబెట్ సంస్థ) వెల్లడించింది. ప్రకటనల ఆదాయంతో పాటు ప్రీమియం సేవలను కూడా ముఖ్య ఆదాయ వనరుగా మార్చుకోవాలని యూట్యూబ్ ప్రయత్నిస్తోంది. ఇదిలా ఉంటే, టీవీ వినియోగదారుల కోసం స్కిప్ చేయలేని 90 సెకన్ల ప్రకటనలు తీసుకురానున్నారనే వార్తలను యూట్యూబ్ ఖండించింది. అలాంటి ప్రణాళికలు ప్రస్తుతం లేవని స్పష్టం చేసింది. మొత్తానికి, ఈ ధరల పెంపు భవిష్యత్తులో ఇతర దేశాల్లో కూడా అమలు చేసే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలపై గుడ్ న్యూస్ వాహనదారులకు భారీ ఊరట




**న్యూఢిల్లీ,** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు ఊరటనిచ్చే కీలక ప్రకటన వెలువడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మరియు బ్రిటిష్ భాగస్వామి బీపీ కలిసి నిర్వహిస్తున్న జియో–బీపీ ఇంధన రిటైల్ సంస్థ వినియోగదారులకు శుభవార్త అందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, తమ పెట్రోల్ ధరలను పెంచే ఆలోచన లేదని జియో–బీపీ స్పష్టం చేసింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా ధరలను స్థిరంగా ఉంచాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ సంస్థలు ధరలను పెంచిన పరిస్థితిలో ఈ నిర్ణయం వాహనదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తోంది. ఇంధన ధరలపై స్పందించిన సంస్థ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించడం వల్ల ధరల ఒత్తిడి కొంతవరకు తగ్గిందని, అందువల్ల ధరలను పెంచాల్సిన అవసరం తక్కువైందని పేర్కొన్నాయి. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు మద్దతుగా నిలుస్తామని వెల్లడించాయి. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ బంకులు ఉండగా, రిలయన్స్ సంస్థకు సుమారు 2,185 బంకులు ఉన్నాయి. పెట్రోల్ అమ్మకాలలో దాదాపు 4 శాతం, డీజిల్ అమ్మకాలలో 6 శాతం మార్కెట్ వాటా ఈ సంస్థకు ఉంది. ఇటీవల కాలంలో పెట్రోల్ అమ్మకాలు 30 శాతం, డీజిల్ అమ్మకాలు 25 శాతం పెరిగినట్లు కంపెనీ తెలిపింది. మొత్తంగా చూస్తే, పెరుగుతున్న చమురు ధరల మధ్య జియో–బీపీ తీసుకున్న ఈ నిర్ణయం వాహనదారులకు తాత్కాలికంగా పెద్ద ఊరటగా నిలుస్తోంది. భవిష్యత్తులో అంతర్జాతీయ పరిస్థితులపై ఆధారపడి ధరల్లో మార్పులు ఉండే అవకాశమున్నప్పటికీ, ప్రస్తుతం మాత్రం ఇది మంచి వార్తగా భావించవచ్చు.